
# సాక్షి 24|7

విజయనగరం

బుధవారం 30-8-2017





ఎలాంటి రక్షణ కవచాలు, ఏర్పాట్లు లేకుండా విద్యుత్ స్తంభంపై పని చేస్తున్న సిబ్బంది

# ప్రాణాలతో చెలగాటం

అది లేకపోతే ఒక్క క్షణం కూడా బతకలేం. ఒక గంటపాటు నిలిచిపోతే ఇక జీవితం గడిచేదెలా అన్నట్టు కంగారుపడతాం. అది మరికొన్ని గంటలవరకూ రాకపోతే మరింత తల్లడిల్లిపోతాం. అదే విద్యుత్. కానీ దానివెనుక ప్రాణాపాయం కూడా దాగి ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా... సంస్థ యాజమాన్యం పొరపాటు వల్లనైనా విద్యుత్‌షాక్‌తో ప్రాణాలు కోల్పోవాల్సి ఉంటుంది. ఏటా సంభవిస్తున్న మరణాలు జిల్లాలో వ్యవస్థ పనితీరును నిలదీస్తున్నాయి. అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్నాయి. అయినా వారిలో మార్పు రావడంలేదు. రోజూ ఎక్కడో ఓ చోట... ఏదో ఒక రూపంలో ప్రాణాలు హరిస్తూనే ఉంది.

- కాటేస్తున్న విద్యుత్ తీగలు
- ఏటా పెరుగుతున్న విద్యుదాఘాత మరణాలు
- పన్నెండేళ్లలో 215 మంది దుర్మరణం
- మృతుల్లో అన్నదాతలే అధికం
- ఆదాయంపైనే అధికారుల దృష్టి
- ప్రమాదాల నివారణకు చర్యలు శూన్యం



భవనానికి ఆనుకుని అడ్డదిడ్డంగా అల్లుకున్న విద్యుత్ తీగలు

సాక్షి ప్రతినిధి, విజయనగరం:

అన్నం పెట్టే అన్నదాత అకారణంగా ప్రాణాలు వదులుతున్నాడు. రైతన్నకు ఆసరాగా ఉండే మూగజీవాలు అన్యాయంగా అసువులు బాస్తున్నాయి.. ప్రకృతి ప్రకోపానికో లేక అనారోగ్యమో మరణానికి కారణమైతే అదోదారి కానీ ఏ నేరం చేయకుండా విద్యుత్ షాక్‌కు గురై చనిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలోని విజయనగరం సర్కిల్‌లో ఇటీవల ఇలాంటి విషాదాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. గడచిన పన్నెండేళ్లలో

- మిగతా 2వపేజీలో ▶

- జీఎస్‌టీ పుణ్యమాని నిలిచిపోయిన చంద్రన్నబాట పనులు
- నేటికీ నిర్ధారణ కాని పర్సంటేజీలు
- ఆదినుంచీ ఎదురవుతున్న సమస్యలతో సతమతం
- స్పష్టత వస్తేనే నిర్మిస్తామంటున్న సర్పంచ్‌లు



సీసీ రహదారి

# అవాంతరాల బాటలు

జిల్లాలో చంద్రన్నబాట రహదారులకు వరుసగా అవాంతరాలు వస్తున్నాయి. రెండేళ్ల క్రితం ఉపాధి హామీ కాంపొనెంట్ పథకం ద్వారా విస్తృతంగా చేపట్టిన నిర్మాణాలు తరువాత వచ్చిన కొత్త నిబంధనలతో డీలా పడ్డాయి. దానిపైనా చర్చలు ఫలించి నిర్మాణానికి ఒప్పందాలు పూర్తి చేసుకుంటే ఇప్పుడు జీఎస్టీ మరో సమస్యగా మారింది. దీనిపై కమిషన్ నుంచి స్పష్టం లేకపోవడంతో ఎక్కడా పనులు ప్రారంభించిన దాఖలాలు కానరావడంలేదు.

విజయనగరం కంటోన్మెంట్:

జీఎస్‌టీ ప్రభావం చంద్రన్న బాట సీసీ రోడ్ల నిర్మాణాలకూ తాకింది. వివిధ రంగాల వ్యాపారులు జీఎస్‌టీని వ్యతిరేకిస్తుండగా తాజాగా దీని ప్రభావం జిల్లా వ్యాప్తంగా నిర్మాణం కావాల్సిన చంద్రన్న బాట సీసీ రోడ్లపై పడింది. జీఎస్టీ ఎంత వేయాలనే దానిపై కమిషన్ తేల్చకపోవడంతో ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. ఇప్పటికే ఉపాధి నిధుల శాతం తగ్గించేయడంతో కొన్నాళ్లపాటు నిలిచిపోయిన ఈ నిర్మాణాలకు జీఎస్టీ విధానం మూలిగే నక్కపై తాటి పండు చందంగా తయారైంది.

## లక్ష్యసాధన ప్రశ్నార్థకమే!

జిల్లాలో ఈ ఏడాది 340 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లను నిర్మించాల్సి ఉంది. కానీ కేవలం 58 కిలోమీటర్లు

- మిగతా 2వపేజీలో ▶

## వచ్చే నెలాఖరునాటికి జలసిరి పూర్తి

- అధికారులకు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్ యాదవ్

**విజయనగరం పూల్‌బాగ్:** జిల్లాలో ఎన్టీఆర్ జలసిరి కింద మంజూరైన సోలార్ పంపుసెట్లను సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేసి వినియోగించుకునేలా పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో డ్వామా, నెడ్‌క్యాప్, ఈపీడీసీఎల్ అధికారులు, సోలార్ పంపుసెట్లు ఏజెన్సీలతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జలసిరి కింద 1746 బోర్లు మంజూరు చేశామనీ, వాటిలో కొన్ని పూర్తికాగా, మరికొన్ని ప్రగతిలో ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న మిగిలిన 1150 బోర్లు సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంతవరకు డీడీ రూపంలో చెల్లించిన లబ్ధిదారులను గుర్తించి ఆయా తేదీల ప్రకారం మొదట చెల్లించిన వారికి మొదటిగా సోలార్ పంపుసెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుని వాటా చెల్లింపు గురించి ఆరా తీసిన కలెక్టరు పలు ప్రాంతాల్లో లబ్ధిదారుని వాటా సొమ్ము వసూలు చేయలేని ఏపీడీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్ర భుత్వం సబ్సిడీ రూపంలో ఎన్టీఆర్ జలసిరి పంపుసెట్లను అందిస్తున్నప్పటి కీ లబ్ధిదారుని వాటా సొమ్ము వసూలు చేయకపోవటం శోచనీయమని 15 రోజుల్లోగా లబ్ధిదారుని వాటా వసూలు చేసి చెల్లించకపోతే సంబంధిత ఏపీడీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ముఖ్య ప్రణా ళికాధికారి జె.విజయలక్ష్మి, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, నెడ్‌క్యాప్, ఈపీడీసీఎల్ అధికారులు జిన్నా, యాక్సస్, ఆర్‌కే తదితర ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వారెక్కాల్సిన రైలు ఆగలే...

- ఆమదాలవలసలో ఆగని స్పెషల్ ట్రైన్
- అవాక్కయిన 25 మంది ప్రయాణికులు
- చీపురుపల్లిలో 25 నిమిషాల పాటు నిలిపివేత
- వెనుకనుంచి పాసింజర్ రైల్లో వచ్చి రైలు ఎక్కిన వైనం



ఆమదాలవలస నుంచి ప్యాసింజర్ రైలులో వచ్చి చీపురుపల్లిలో నిలిచి ఉన్న హౌరా- సికింద్రాబాద్ రైలు ఎక్కుతున్న ప్రయాణికులు



చీపురుపల్లిలో నిలిపివేసిన హౌరా- సికింద్రాబాద్ స్పెషల్ రైలు

**చీపురుపల్లి:**

సాంకేతిక పరంగా రైల్వే ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. రైల్వే అధికారుల పొరపాటో లేక సమాచారం లేకనో తెలియదు గాని మొత్తం మీద ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. రైల్వే అధికారుల పొరపాటు కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలసలో 25 మంది ప్రయాణికులు రైలు ఎక్కక అవస్థలు చెందగా వారి కోసం స్పెషల్ రైలును చీపురుపల్లిలో 25 నిమిషాలు నిలిపి అందులో ఉన్న వందలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనేలా చేశారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలివి. 07163 నంబరు గల హౌరా- సికింద్రాబాద్ రైలు మంగళవారం వచ్చింది. అందులో ఎక్కేందుకు ఆమదాలవలసలో 25 మంది ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేయించుకుని ఎదురు చూస్తున్నారు. సాయంత్రం దాదాపు 4 గంటల సమయంలో ఆ రైలు వచ్చినప్పటికీ ఆగలేదు. కంగుతిన్న ప్రయాణికులు స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించారు. ఎలాగైనా తమను సికింద్రాబాద్ అదే రైలులో పంపించాలని ప్రయాణికులు పట్టుబట్టారు. స్టేషన్ మాస్టర్ ఉన్నత అధికారులతో చర్చించి ఆ స్పెషల్ రైలును చీపురుపల్లిలో నిలిపివేయించారు. అనంతరం అప్పటికే ఆలస్యంగా వస్తున్న పలాస- విశాఖపట్నం ఈఎమ్‌యూలో ప్యాసింజర్ రైలులో ఆ 25 మంది ప్రయాణికులను చీపురుపల్లి పంపించి హౌరా- సికింద్రాబాద్ రైలులో ఎక్కించారు. అంతవరకు చీపురుపల్లిలోనే ఆ రైలు నిలిపివేయాల్సి వచ్చింది. ఇలా రైల్వే అధికారుల పుణ్యమాని వందలాది మంది ప్రయాణికులు అవస్థలు పడ్డారు. వాస్తవానికి ఆ రైలుకు ఆమదాలవలసలో హాల్టు లేదనీ అందువల్లే స్టేషన్ మాస్టర్‌కు గాని కంట్రోలర్‌కు గాని సాంకేతిక సమాచారం అందలేదని రైల్వే వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. అయితే హాల్టు లేకుండా రిజర్వేషన్ ఎలా ఇచ్చారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

# ప్రాణాలతో చెలగాటం

మొదటి పేజీ తరువాయి

ఈ ఒక్క జిల్లాలోనే 215 మంది విద్యుత్ షాక్ వల్ల చనిపోయారు. విద్యుత్ బిల్లు చెల్లించడం ఒక్క రోజు ఆలస్యమైనా జరిమానా విధిస్తూ వినియోగదారుల నుంచి బిల్లుల రూపంలో రూ.కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్న విద్యుత్ శాఖలో అధికారుల బాధ్యతారాహిత్యం ఈ మరణాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. వేలకు వేలు జీతం తీసుకుంటున్నపుడు ఆ వృత్తికి న్యాయం చేయాలనే కనీస విజ్ఞతలేని కొందరి వల్ల ఎందరివో జీవితాలు నాశనమవుతున్నాయి. ఎన్నో కుటుంబాలు వీధినపడుతున్నాయి.

### కాచుకున్న మృత్యువు

జిల్లాలో 6,539 కిలోమీటర్ల మేర విద్యుత్ వ్యవస్థ విస్తరించి ఉంది. ఎనిమిది సబ్‌డివిజన్‌లు, 36 సెక్షన్ కార్యాలయాలు, 33/11 కేవీ సబ్‌స్టేషన్లు తొంభైఒకటి, 132 కేవీ సబ్‌స్టేషన్‌లు ఆరు, 220 కెవి సబ్‌స్టేషన్‌లను మూడు ఉన్నాయి. 10,124 కిలోమీటర్ల మేర 11 కేవీలో హై టెన్షన్ విద్యుత్ వైర్లు, 5,380 కిలోమీటర్ల మేర 11 కేవీ విద్యుత్ వైర్లు ఉన్నాయి. అంతేకాకుండా11కేవీ, 32కేవీ, 132కేవీ, 220 కేవీ ఫీడర్లతో పాటు వివిధ రకాల ట్రాన్స్‌ఫార్మర్లు 14,358 వరకు ఉన్నాయి. వీటిలో ఎక్కడ ఏ తీగ తగిలినా ప్రాణం పోవాల్సిందే. విద్యుత్ తీగలు మృత్యు పాశాల్లా వేలాడుతున్నాయి. కాటేసేందుకు కాచుకుని కూర్చుంటున్నాయి. పట్టణాలు, గ్రామాలు అనేతేడా లేకుండా జిల్లా అంతటా ప్రమాదకరంగానే ఉన్నాయి. 430 ఓల్ట్స్, 11 కేవీ విద్యుత్ లైన్లు నివాసాల మధ్యనే ఉంటాయి. వీటి ద్వారా వచ్చిన విద్యుత్‌ను డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా వినియోగదారులకు సరఫరా చేస్తారు. అంతేగాకుండా 120కేవీ, 220కేవీ, 320 కేవీ, 460 కేవీల వి ద్యుత్ సరఫరా ఉంటుంది. భవనాల మీదుగా వెళుతున్న విద్యుత్ తీగలు చేతులకు తగులుతున్నాయి. వాటిని అనుకోకుండా తాకి చిన్నపిల్లలు, మహిళలు మృత్యువాత పడుతున్నారు. వైరింగ్, ఎర్తింగ్ విషయంలో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్ల లో-ఓల్టేజ్, హై-ఓల్టేజ్‌లు ఏర్పడి ఒక్కోసారి అవే ప్రాణాలు తీస్తున్నాయి.

**జిల్లాలో గడిచిన 12 ఏళ్లలో విద్యుత్ ప్రమాదాలు:**

| సంవత్సరం | ప్రమాదాల సంఖ్య |
|---|---|
| 2006–07 | 14 |
| 2007–08 | 20 |
| 2008–09 | 09 |
| 2009–10 | 12 |
| 2010–11 | 07 |
| 2011–12 | 18 |
| 2012–13 | 18 |
| 2013–14 | 10 |
| 2014–15 | 21 |
| 2015–16 | 32 |
| 2016–17 | 39 |
| 2017–18 (ఇప్పటి వరకూ) | 15 |
| **మొత్తం** | **215** |



విద్యుత్ షాక్‌తో చనిపోయిన లెంక నారాయణరావు

### అన్నదాతలే అధికం:

విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోతున్న వారిలో రైతులే ఎక్కువ. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగునీటి అవసరాలకు బోర్లను ఉపయోగించే రైతులు వేళాపాళా లేని విద్యుత్ సరఫరా వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వ్యవసాయానికి 9గంటలు పగటి వేళ విద్యుత్ సరఫరా చేస్తామని ఎన్నికల ముందు టీడీపీ హామీ ఇచ్చినా నేటికీ అది నెరవేర్చలేదు. దీంతో రోజుకు 7గంటలే విద్యుత్ అందుతోంది. అది కూడా రెండు, మూడు విడతల్లో అందిస్తున్నారు. రాత్రి వేళ విద్యుత్ ఇస్తున్నారు. దీనివల్ల రైతులు చీకట్లో పంట చేలల్లో బోర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఆ సమయంలో వైర్లు కనిపించక, స్విచ్‌లు సరిగ్గా లేక అన్నదాతలు మృత్యువాత పడుతున్నారు.

### నిబంధనలతో పరిహారం దూరం

నిజానికి విద్యుత్ షాక్‌తో జరిగే మరణాలన్నిటినీ తమ తప్పులుగా విద్యుత్ శాఖ ఒప్పుకోదు. తహసీల్దార్ ధ్రువీకరణ పత్రం, వైద్యులు అందించే పోస్టుమార్టం రిపోర్ట్, లీగల్ సర్టిఫికెట్ అంటూ సవాలక్ష సర్టిఫికెట్లు తీసుకుని సంస్థ ఈ–సేవా కేంద్రంలో దరఖాస్తు చేయాలి. అన్నీ సక్రమంగా ఉంటే ఇదిగో అదిగో అంటూ బాధితులను అధికారులు తమ చుట్టూ తిప్పించుకుంటున్నారు. గ్రామీణులకు ఈ సర్టిఫికెట్ల గురించి పెద్దగా అవగాహన లేకపోవడంతో ప్రమాదం జరిగిన వెంటనే తగు ఏర్పాట్లు చేసుకోలేకపోతున్నారు. పోస్టుమార్టం చేయించాలని కూడా తెలియక వదిలేస్తున్నారు. దీంతో అన్ని మరణాలు రికార్డులకు ఎక్కడం లేదు.

### అధికారుల నిర్లక్ష్యం

స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు సక్రమంగా ఉన్నాయో లేదో కనీసం సరిచూసుకోవడం లేదు. నాసిరకం విద్యుత్ స్తంభాలు, సామగ్రి వాడటంతో ఈదురుగాలులు సంభవించే సమయంలో అవి విరిగి, తెగిపడుతున్నాయి. చెట్ల కొమ్మలు విద్యుత్ తీగెలపై పడిపోతుంటే. అవి తెగి నేలపై పడి జనం ప్రాణాలు హరిస్తున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా ఉండటం లేదు. వార్షిక తనిఖీలు చేస్తున్నామని చెప్పడం తప్ప అవి సకాలంలో జరగడం లేదు. విద్యుత్ శాఖ అధికారులు సక్రమంగా పని చేస్తే ప్రమాదాలు ఇంతలా జరగవనే వాదన ఉంది.

### సిబ్బందికీ నరకమే

విజయనగరం పట్టణ శివారుల్లో గల గాజులరేగలో ఉన్న కామాక్షి దాల్ మిల్లు ఆవరణలో ఈ నెల 9న చోటు చేసుకున్న విద్యుత్ ప్రమాదం అధికారుల నిర్లక్ష్యానికి తార్కాణంగా నిలిచింది. విద్యుత్ శాఖలో లైన్‌మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న మహమ్మద్‌రషీద్ మత్యువాత పడ్డారు. అదేరోజున పూసపాటిరేగ మండలం ఎరుకొండ సమీపంలో గల పంటపొలాల్లో ఎర్ర భవానీ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించటంతో అక్కడికక్కడే మృతి చెందారు. కనీసం పని జరుగుతున్న సమయంలో విద్యుత్ సరఫరా లేకుండా జాగ్రత్త పడలేకపోవడం వల్ల ఈ రెండు ప్రాణాలూ పోయాయి. ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకుండానే సిబ్బంది ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తున్నారు.

### ఇంటి దీపాన్ని ఆర్పేసింది:

పోలీస్ ఉద్యోగంలో చేరి కుటుంబానికి ఆసరా అవుతాడనుకున్న కొడుకు కరెంటు తీగలకు బలైపోయాడు. చెట్టంత కొడుక్కి తలకొరివి పెట్టి ఆ తండ్రి గుండెలవిసేలా రోదించాడు. భోగాపురం మండలం చాకివలస గ్రామంలో కొద్ది రోజుల క్రితం జరిగిన సంఘటన ఇది. ఈ గ్రామానికి చెందిన లెంక రమణ, పైడమ్మ దంపతులకు ఒక కొడుకు, కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం చేసి పంపించారు. వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న వీరికి ఇరవై రెండేళ్ల కొడుకు లెంక నారాయణరావే ఆధారం. ఇంటర్ వరకు చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరాలని రాత పరీక్ష కూడా పూర్తి చేశాడు. ఈ లోగా గ్రామంలో ఖాళీగా ఉండకుండా ఉపాధి హామీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ వచ్చిన ఆదాయంతో తండ్రికి ఆసరాగా ఉంటున్నాడు. కానీ విధి ఆ కుంటుంబాన్ని విద్యుత్ షాక్ రూపంలో కాటేసింది. షాక్‌కు గురై లెంక నారాయణరావు చనిపోయాడు. చేతికందిన కొడుకు ప్రాణాలు వదలడంతో ఆ కుటుంబం దిక్కులేనిదైపోయింది.



లెంక రమణ (నారాయణరావు తండ్రి)



## అవాంతరాల బాటలు

మొదటి పేజీ తరువాయి

మాత్రమే పూర్తయ్యాయి. ఇవీ గతంలో మంజూరయినవే. వీటికి జీఎస్టీకి సంబంధం లేదు. తాజాగా 2017–18 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా నిర్ణయించుకున్న సీసీ రహదారులకు మాత్రం జీఎస్టీ విధానం అన్వయించకపోవడం వల్ల నిలిచిపోయాయి. ఎంత శాతం పన్ను ఉంటుందన్న విషయం కమిషన్ స్థాయిలో నిర్ణయించాల్సి ఉన్నందున సర్పంచ్‌లు నిర్మాణాలకు దూరంగా ఉంటున్నారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ పన్నులు చెల్లించాల్సి ఉంది. 9 శాతమయితే రెండు విభాగాల్లో 18 శాతం పన్ను ఉంటుంది. ఇది ఎక్కువ. మరో పక్క ఆరు శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో పన్నెండు శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఏ పరిధిలో పన్ను చెల్లించాల్సి ఉంటుందోనన్న విషయమై జీఎస్టీ కౌన్సిల్ తేల్చకపోవడంతో సీసీ రోడ్ల నిర్మాణాలపై అయోమయం నెలకొంది.

### మొదటినుంచీ అవాంతరాలే..

సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధుల కొరత వంటి సమస్యలు గతంలోనూ ఉన్నాయి. కానీ ఒకటిని మించి మరొకటి సమస్యలు రావడంతో ఈ రోడ్ల నిర్మాణాలు మాత్రం జోరందుకోవడం లేదు. గతంలో 50 శాతం నిధులు తాము పెట్టలేమని చిన్న గ్రామ పంచాయతీల సర్పంచులు చేతులెత్తేసిన సమయంలో నిబంధనలు మార్చారు. దీని ప్రకారం 2 వేల జనాభా లోపు ఉన్న గ్రామ పంచాయతీలకు 90ః10 నిష్పత్తిలో, 2వేల నుంచి 9వేల జనాభా మధ్య ఉన్న గ్రామ పంచాయతీలకు 70ః30 నిష్పత్తిలో, 9వేల జనాభా దాటితే 50 శాతం భాగస్వామ్యం వహించాల్సి ఉంది. ఈ ఏడాది జిల్లాలో 340 కిలోమీటర్ల సీసీ రహదారుల లక్ష్యాన్ని నిర్ణయిం చారు. అంటే మండలానికి పది కిలోమీటర్ల చొప్పున నిర్మించాల్సి ఉంది. ఒక్కో మండలానికి కనీసం నెలకు 2 కిలోమీటర్ల రహదారులు పూర్తయినా ఐదు నెలల్లో ఈ రహదారుల నిర్మాణాలు పూర్తి కావాలి. కానీ ఎక్కడా పనులు మొదలుకాలేదు. మ రో పక్క సిమ్మెంటు కొరతకూడా వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా తక్కువ ధరకు సిమ్మెంటు సరఫరా చేస్తామని ముందుగా ఒప్పందం చేసుకున్న కంపె నీలు ఇప్పుడు కనీసం సరఫరా చేయడం లేదని సర్పంచ్‌లే చెబుతున్నారు. ఇలా కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలున్నట్టు సిమ్మెంటు రహదారుల నిర్మాణానికి ఆది నుంచి ఎదురు దెబ్బలే తగులుతున్నాయి.

# అందని ద్రాక్షే!

- వసతి వున్నా.. ఫలితం సున్నా...
- ప్రారంభానికి నోచుకోని ఆదర్శ పాఠశాలల వసతిగృహాలు
- విద్యార్థులకు తప్పని అవస్థలు

అంగట్లో అన్నీ వున్నా అల్లుడు నోట్లో శని వున్న చందంగా తయారైంది జిల్లాలోని ఆదర్శ పాఠశాలలకు చెందిన వసతిగృహాల పరిస్థితి. ఈ పాఠశాలల వసతిగృహాలు పలుచోట్ల ప్రారంభానికి నోచుకోకపోవడంతో విద్యార్థులకు అందని ద్రాక్షగానే మిగిలాయి. వివరాల్లోకి వెళ్తే...


మెరకముడిదాం మండలం గర్భాం గ్రామంలో ప్రారంభానికి నోచుకోని మోడల్ స్కూల్ వసతిగృహం

**మెరకముడిదాం(చీపురుపల్లి):**

జిల్లాలో మొత్తం 16 ఏపీ మోడల్ పాఠశాలలు వున్నాయి. ఈ ఆదర్శ పాఠశాలల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకూ చదువుతున్న విద్యార్థినుల కోసం ప్రభుత్వం వసతిగృహాలను ఏర్పాటు చేసింది. ఒక్కో వసతిగృహంలో నాలుగు తరగతులకు చెందిన 100 మంది విద్యార్థినులు ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంతవరకూ బాగానే వుంది. రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన భవనాలకు ఏళ్లు గడుస్తున్నా...ఇంతవరకూ జిల్లాలో ఒక్క వసతిగృహం కూడా ప్రారంభానికి నోచుకోలేదు. జిల్లాలో ఈ మోడల్ స్కూల్స్ ప్రారంభమై ఐదేళ్లు కావస్తున్నా... వీటి వసతిగృహాలు అందుబాటులోకి రాకపోవడంతో 16 పాఠశాలల్లో చదువుతున్న 1600 మంది విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు. వసతిగృహాలు ప్రారంభం కాకపోవడంతో దూర ప్రాంతాల నుంచే వచ్చే విద్యార్థినులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వసతిగృహాలు ఉన్నాయే తమ పిల్లలను ఇందులో చేర్చామని ఇప్పుడు ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్నామని వాపోతున్నారు. ఇదిలా వుంటే మెరకముడిదాం, వేపాడ వసతిగృహాలకు ఇంతవరకూ విద్యుత్ సరఫరా కూడా లేని పరిస్థితి.

**నియామకాలు జరగకే...**

ఆదర్శ పాఠశాలలకు చెందిన వసతిగృహాలు ఇంతవరకూ ప్రారంభానికి నోచుకోకపోవడంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు నుంచి ఆరా తీయగా వసతిగృహాలకు సంబంధించిన సిబ్బంది నియామాకాలు జరగకే ప్రారంభించలేదని తెలిసింది. ఐదేళ్లుగా సిబ్బందిని నియమించకుండా ఇలాగే విద్యార్థినులను అవస్థల పాల్జేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా సిబ్బందిని నియమించి వసతిగృహాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని విద్యార్థినులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

**దూరం నుంచి వస్తున్నా...**

పాఠశాలకు 15 కిలోమీటర్లు దూరంలో వున్న భగీరథీపురం మాది. రోజూ పాఠశాలకు 15 కిలోమీటర్లు దూరం నుంచే వస్తున్నాను. వసతి గృహం ప్రారంభమైతే మాకు ఇబ్బందులు వుండేవి కాదు. ఇంకా ఎన్ని రోజులు మేము ఇలా ఇబ్బందులు పడాలి. వెంటనే వసతిగృహాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలి.

– సిహెచ్.వాణి,
మోడల్ స్కూల్ విద్యార్థిని, భగీరథీపురం

**త్వరలో ప్రారంభిస్తాం...**

జిల్లాలో వున్న 16 మోడల్ స్కూల్స్‌కు చెందిన వసతిగృహాలు ఇంకా ప్రారంభం కాని మాట వాస్తవమే. అయితే వీటిని ప్రారంభించకపోవడానికి కారణమేమిటంటే వార్డెన్ల నియామకం. కుక్‌లు నియామకం ఇంకా పూర్తి కాలేదు. అలాగే వసతిగృహాలకు సంబంధించి సరుకులు పంపిణీకి టెండర్ల ప్రక్రియ కూడా ఇంకా పూర్తి కాలేదు. ఇవన్ని పూర్తయిన వెంటనే వసతిగృహాలను ప్రారంభిస్తాం.

–ఎస్.అరుణకుమారి,
జిల్లా విద్యాశాఖాధికారి, విజయనగరం

## గంజాయి కలకలం

- మురుగు కాలువలో పారబోత
- 26 ప్యాకెట్లలో 350కిలోల గంజాయి లభ్యం
- ఆధారాల కోసం సీసీ కెమెరాల పరిశీలన


కోటదుర్గ గుడి ఎదురుగా మురుగు కాలువలో ప్రత్యక్షమైన గంజాయి ప్యాకెట్లు

**సాలూరు:** పట్టణంలోని కోటవీధిలోని కోటదుర్గ గుడి ఎదురుగా వున్న మురుగు కాలువలో గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి ప్యాకెట్లను పారవేయడం స్థానికంగా కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున గంజాయి ప్యాకెట్లను స్థానికులు గుర్తించారు. మొత్తం 26 ప్యాకెట్లలో నిల్వ చేసిన గంజాయి మురుగు కాలువలో తేలుతుందన్న విషయం విస్తృతంగా ప్రచారం కావడంతో వాటిని చూసేందుకు పరిసర ప్రాంత వాసులు ఆసక్తి కనబరిచారు.

**ఎవరు పారబోశారు?**

గంజాయిని అక్రమంగా తరలించేందుకు సిద్ధం చేసిన ప్యాకెట్లను, కాలువలో పారేయడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. బహిరంగ మార్కెట్లో లక్షల రూపాయలు విలువ చేసే గంజాయిని పారవేయడానికి బలమైన కారణమే వుంటుందన్న వాదన వినవస్తోంది. ఇటీవల సాలూరులో గంజాయి మూలాలు శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైన నేపథ్యంలో దీన్ని నిజం చేసేలా కాలువలో గంజాయి ప్రవహించడం సర్వత్రా కలకలం సృష్టించింది. పోలీసులు తమ చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారన్న విషయం గుర్తించి, భయంతో గంజాయిని పారవేసారా? లేక ఒడిశా రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తూ, పోలీసుల కంట పడతామన్న భయంతో జాతీయ రహదారి నుంచి వాహనాన్ని మళ్లించి, కోటవీధి కాలువలో పారేసి వుంటారని కొందరు భావిస్తున్నారు.

**సీసీ పుటేజీల పరిశీలన**

కాగా కోటదుర్గ గుడి ఎదురుగా వున్న కోపరేటివ్ అర్బన్ బ్యాంకు సీసీ పుటేజీలతో పాటు డీలక్స్ సెంటర్లోని పుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు అటుగా వెళ్లిన వాహనాలు, సంచరించిన వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించారు.

**లారీ అడ్డుగా వుండడంతో పట్టుబడని వైనం**

అర్బన్ బ్యాంక్ ఎదురుగా వున్న కాలువలో గంజాయి ప్యాకెట్లు వేసిన చోట తెల్లవారుజామున 5గంటలకు ఒక లారీని నిలిపారు. కాసేపటి తర్వాత అది వెళ్లిపోయింది. ఆ ఒక్క ఘటన మినహా, ఆ కాలువ ఎదుట ఏ వాహనం నిలపకపోవడం, కాలువ వైపు ప్యాకెట్లతో ఎవరూ వెళ్లకపోవడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. లారీని అడ్డంపెట్టి కాలువలో పారేసి, డీలక్స్ సెంటర్ వైపు తిరిగి వెళ్లి వుంటారని భావిస్తున్నారు.

## యువకుని ఆత్మహత్య



**కొత్తవలస రూరల్ (శృంగవరపుకోట):** కొత్తవలస మండలం గొల్లలపాలెం గ్రామానికి చెందిన ఉరిటి అప్పలరాజు (24) అనే యువకుడు అనారోగ్యంతో నొప్పులు తాళలేక ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కొత్తవలస పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళ్తే...అప్పలరాజు విశాఖపట్నంలో రైల్వే కలాసీగా పనిచేస్తున్నాడు. 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవలే ఇంటికి తీసుకువచ్చారని తెలిపారు. మంగళవారం ఇంట్లోఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు అప్పలరాజు అన్నయ్య చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చేతికందొచ్చిన కొడుకు తమకు దూరం కావటంతో తలిదండ్రులు అప్పారావు, సింహాచలం కన్నీరుమున్నీరయ్యారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు


తీవ్రంగా గాయపడ్డ సన్యాసులు

**శృంగవరపుకోట రూరల్:** ఎస్.కోట మండలం తలారి పంచాయతీ శివారు చుక్కవానిపాలెం గ్రామానికి చెందిన లగుడు సన్యాసులు (70) అనే వృద్ధుడు హైటెన్షన్ విద్యుత్ వైరు తగిలి మంగళవారం తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ఆటో, 108 సాయంతో ఎస్.కోటలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం విశాఖలోని కింగ్‌జార్జ్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి క్షతగాత్రుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు...చుక్కవానిపాలెంకి చెందిన లగుడు సన్యాసులు సంతగైరమ్మపేట గ్రామ శివారున గల తన భూమికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా సమీపంలో రోడ్డుపై పడి ఉన్న క్రషర్‌కు విద్యుత్ సరఫరా చేసే హైటెన్షన్ తీగలను చూసుకోకుండా తాకాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా 108లో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ తరలించారు. ఎస్ఐ మారూఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గూడ్స్ రైలు ఢీ కొని రైల్వే ఉద్యోగి మృతి


రెడ్డి కృష్ణ(ఫైల్)

**పార్వతీపురం టౌన్:** గూడ్స్ ఢీకొన్న సంఘటనలో రైల్వే ఉద్యోగి మృతి చెందాడు. మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో పార్వతీపురం – గుమడ స్టేషన్ల మధ్య డౌన్ లైన్‌ను ఉద్యోగి పరిశీలిస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ సంఘటనలో పార్వతీపురం రైల్వే సెక్షన్ ఇంజినీరింగ్ విభాగంలో కీ మెన్‌గా పని చేస్తున్న రెడ్డి కృష్ణ(45) అక్కడికక్కడే మృతి చెందాడు. గూడ్స్ రైలు బలంగా ఢీకొట్టడంతో అతని శరీరం పూర్తిగా నుజ్జుగా మారి శరీర భాగాలన్నీ చెల్లా చెదురుగా తుళ్లి పడ్డాయి. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు కేసును నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు క్రిష్ణకి భార్య మంగ, కుమారుడు మణికంట ఉన్నారు. క్రిష్ణ మృతితో కొత్తవలసలోని వారి కుటుంబం శోకంలో మునిగింది

## కాలువలో మృతుని ఆధారాలు లభ్యం

**విజయనగరం టౌన్:** మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న పెద్ద కాలువలో సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని మృతదేహం బయటపడింది. దీనికి సంబంధించి మృతుని జేబులో లభించిన కార్డుల ఆధారంగా చూసినప్పటికీ , బంధువులు కూడా పోల్చలేని పరిస్థితి ఏర్పడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేంద్రాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా టూటౌన్ ఎస్ఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాలువలో పడి మృతి చెందిన వ్యక్తిని కామేశ్వరరావుగా గుర్తించగలిగామన్నారు. ఆయన బంధువుల నుంచి వివరాలు సేకరించామని, అందులో భాగంగా ఆయన మెడలో తాడు, ఎడమ కాలికి ఆపరేషన్ అయిందని, వాటిని బట్టి నిర్ధారించుకోగలిగామన్నారు.

## నేరాలకు పాల్పడే వారిపై కన్నేయండి : ఎస్పీ


మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు

**విజయనగరం టౌన్:** వరుస నేరాలకు పాల్పడే వారిని గుర్తించి, వారిపై హిస్టరీ షీట్‌లు తప్పనిసరిగా తెరిచి, నిరంతర నిఘాను ఉంచాలని ఎస్పీ జి.పాలరాజు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుమార్లు నేరాలకు పాల్పడే వారికి స్టేషన్ బెయిల్‌ను మంజూరు చేయవద్దన్నారు. వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపైన, బెల్టుషాపులు ద్వారా మద్యం విక్రయాలు చేపట్టే వారిపైనా, నిషేధిత ఖైనీ, గుట్కాలు విక్రయదారులు, మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, మద్యం సేవించి బహిరంగ ప్రాంతంలో వీరంగం చేసే వారిపైనా, గంజాయి అక్రమ రవాణాదారులపైనా దాడులు ఉధృతం చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలు పొందే సాంకేతికత జిల్లా పోలీసు శాఖకు త్వరలో అందుబాటులో తీసుకురానున్నట్లు, ఈ పరిజ్ఞానంతో కేసుల మిస్టరీని చేధించవచ్చున్నారు. అదనపు ఎస్పీ అట్టాడ వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పరశురామ్, బొబ్బిలి డీఎస్పీ పి.సౌమ్యలత, ఎస్సీ,ఎస్టీ సెల్ డీఎస్పీలు టి.త్రినాథ్, గురుమూర్తి, సీసీఎస్ డీఎస్పీ ఎఎస్.చక్రవర్తి, ట్రాఫిక్ డీఎస్పీ ఎల్.రాజేశ్వరరావు, మహిళా పీఎస్ డీఎస్పీ కుమారస్వామి, డీటీసీ డీఎస్పీ సిహెచ్‌వి.ప్రసాద్, ఏఆర్ డీఎస్పీ ఎ.హనుమంతు, స్పెషల్ బ్రాంచ్ సీఐ బివిజె.రాజు, డీసీఆర్‌బీ సీఐ రఘు శ్రీనివాస్, లీగల్ అడ్వైయిజర్ జానకి రామరావు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యం



**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

**వృషభం:** పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

**మిథునం:** కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

**కర్కాటకం:** ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

**సింహం:** పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

**కన్య:** అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

**తుల:** కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

**ధనుస్సు:** ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

**మకరం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

**కుంభం:** చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

**మీనం:** రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

# సేవలు

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| సంస్కృతి | రైల్వే | ప్రజావసరాలు | మనకోసం | లైఫ్ స్టైల్ | షాపింగ్ | రవాణా |

## జిల్లా అధికారుల ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| కలెక్టర్ వివేక్ యాదవ్ | 9490194666 |
| కలెక్టర్ క్యాంపు కార్యాలయం | 08922-276177 |
| జేసీ శ్రీకేశ్ బి లట్కర్ | 9491012011 |
| ఆర్డీఓ ఎస్ శ్రీనివాసమూర్తి, విజయనగరం | 9491012021 |
| ఆర్డీఓ సుదర్శన దొర, పార్వతీపురం | 9491012022 |
| వ్యవసాయశాఖ జెడీ జేవిఎస్ఎస్ఎన్ లీలావతి | 9505518020 |
| మార్కెటింగ్ ఏడీ శ్రీనివాసరావు | 9501172818 |
| బీసీ సంక్షేమాధికారి, ఖుష్బూ కొఠారి | 9887011110 |
| డీఈఓ అరుణకుమారి | 9849909102 |
| ఆర్వీఎం పీఓ లక్ష్మణరావు: | 9666663454 |
| ఆర్టీసీ పీఓ ఎం సన్యాశి రావు: | 9959225617 |
| లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ గురవయ్య: | 9573959061 |
| ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.రాజు | 9849905957 |
| బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్వి నాగరాణి: | 9849906005 |
| డీసీసీబీ సీఈఓ కే జనార్ధన | 9989773059 |
| సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్, ఆర్.ఎస్.రామచంద్రరావు | 7702003551 |
| జిల్లా పౌరసరఫరాల అధికారి జె.శాంతి కుమారి | 8008301530 |
| మీసేవ జిల్లా మేనేజర్ పి శ్రావణ్‌కుమార్ | 9985155143 |
| జిల్లా ఆహార భద్రతా అధికారి బీవీఎస్ఆర్‌కే ప్రసాద్ | 9440275889 |
| ఐసీడీఎస్ పీడీ,ఏఈ రాబర్ట్స్ | 9440814584 |
| కెఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్ శ్రీలత | 8008104626 |
| టూరిజం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్‌డి అనిత: | 9000782783 |
| పశు సంవర్ధక శాఖ జేడీవై. సింహాచలం | 9989932802 |
| ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏ ధర్మారావు | 7989272514 |

## వైద్యాధికారుల ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| సి.పద్మజ, డీఎంహెచ్ఓ | 9948051199 |
| జె. రవికుమార్ డీటీసీఓ | 9848104060 |
| జె. రవికుమార్, డీఎల్ఓ | 9848104060 |
| ఎం.కిషోర్‌కుమార్ , డీఐఓ | 9849412258 |
| ఉషశ్రీ, డీసీహెచ్ఎస్ : | 8008553380 |
| కె.సీతారామరాజు, కేంద్రాస్పత్రి సూపరింటెండెంట్ | 8008553390 |
| బి.సుబ్రమణ్యం, ఆర్‌బీఎస్‌కె కో ఆర్డినేటర్ | 8790995121 |
| బి.వి.రవిచంద్ర, ఘోషాస్పత్రి సూపరింటెండెంట్ | 8008553404 |
| కె. సాయిరాం, ఎన్‌టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ | 8333814021 |
| గౌరీ శంకర్ , కేంద్రాసుపత్రి ఆర్ఎంఓ : | 8008553384 |
| మల్లి కార్జున రావు ఘోషాస్పత్రి ఆర్ఎంఓ | 9440126390 |
| బి.సత్యశ్రీనివాస్,రక్తనిధి కేంద్రం వైద్యులు | 9440070099 |
| ఎం. త్రినాథ్,రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి | 9177286188 |
| **అంబులెన్సులు ...** | |
| కేంద్రాస్పత్రి అంబులెన్సు | 08922- 272124 |
| ఘోషాస్పత్రి అంబులెన్సు | 8008553401 |

## పోలీసు అధికారుల సమాచారం

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ ఎస్వీకే రంగారావు | 9440795900 |
| జిల్లా అదనపు ఎస్పీ ఎ.వి.రమణ | 9440904749 |
| జిల్లా అదనపు ఎస్పీ(ఓఎస్‌డీ) సీహెచ్‌వి ఏ నాయుడు | 9440795902 |
| విజయనగరం డీఎస్పీ ఏవి రమణ | 9440795904 |
| బొబ్బిలి డీఎస్పీ జి సౌమ్య లత | 9440795905 |
| పార్వతీపురం ఏఎస్పీ సిద్ధార్థ కౌశిక్ | 9440795906 |
| ఎస్టీఎస్సీ సెల్ డీఎస్పీ టి.త్రినాథ్ | 9490617690 |
| ట్రాఫిక్ డీఎస్పీ ఎల్ రాజేశ్వరరావు | 9440795919 |
| మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ కే కుమార స్వామి | 9440795934 |
| సీసీఎస్ డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి | 9440795920 |
| విజయనగరం సబ్ డివిజన్ వన్‌టౌన్ సిఐ | |
| జి.రఘు శ్రీనివాస్ | 9985851219 |
| టూటౌన్ ఇ.నరసింహమూర్తి | 9440795923 |
| రూరల్ సిఐ డి.లక్ష్మణరావు | 9440795937 |
| భోగాపురం సిఐ ఇ.నరసింహారావు | 9440795925 |
| కొత్తవలస సిఐ బి.లలిత | 7396053010 |
| ఎస్‌కోట సిఐ బి.రమణమూర్తి | 9440795933 |
| చీపురుపల్లి సిఐ సిహెచ్. శ్యామలరావు | 9440795913 |
| గజపతినగరం సిఐ ఎవి.లీలారావు | 9440795929 |
| సాలూరు సిఐ జి.రామకృష్ణ | 9440904753 |
| పార్వతీపురం సిఐ రాంబాబు | 9440795943 |
| బొబ్బిలి టౌన్ సిఐ వై.రవి | 9440795956 |
| బొబ్బిలి రూరల్ సిఐ ఎస్. గోవిందరావు | 9440795950 |
| ఎల్విన్‌పేట సిఐ డి.రాము | 9440904754 |
| సిసిఎస్ సిఐ ఎమ్.వీరకుమార్ | 7396818181 |
| ఎస్‌బి సిఐ బివిజె.రాజు | 9440795918 |
| ఎస్‌బి సిఐ 1 వైవి.శేషు | 8886940743 |
| సిసిఎస్ సిఐ 2 సిఎమ్ఎస్.ప్రకాష్ | 9440858312 |
| కంట్రోల్ రూమ్ సిఐ సుభద్రమ్మ | 9440904724 |
| డిటిసి సిఐ ఆర్.సత్యనారాయణరెడ్డి | 9490601364 |
| కొరియా సిఐ వాసుదేవ్ | 8374651702 |
| డిసిఆర్‌బి సిఐ పి.పైడయ్య | 9440904746 |

## రామతీర్థం సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

– నెల్లిమర్ల

## విజయనగరం వాతావరణం

| గరిష్టం | కనిష్టం |
|---|---|
| 30.5 ° | 25.0 ° |

**నేడు :** ఓ మోస్తరు వానపడవచ్చు. ఆకాశం మేఘా వృతమై ఉదయం హాయిగా, మధ్యాహ్నం అనుకూలంగా ఉండవచ్చు. గరిష్టం 29డి. కనిష్టం: 24డి.

**రేపు :** ఒకటి, రెండు విడతల వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం అనుకూలంగా ఉండవ చ్చు. గరిష్టం 30 డి. కనిష్టం: 25డి.

**శుక్రవారం:** కొద్దిపాటి వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం సౌలభ్యంగా, మధ్యాహ్నం హాయిగా ఉండవచ్చు. గరిష్టం: 31డి. కనిష్టం:25డి.

## ఆస్పత్రి ఫోన్ నంబర్లు

| ఆస్పత్రి పేరు | ఫోన్ నంబరు |
|---|---|
| సాయి ఆస్పత్రి | 944193650 |
| వెంకటరామ ఆస్పత్రి | 08922-236759 |
| సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్ | 08922-222022 |
| వెంకటాద్రి ఆస్పత్రి | 9440018606 |
| సాయి రమ్య ఆస్పత్రి | 9440120277 |
| వెంకటపద్మ ఆస్పత్రి | 7702612346 |

## చికెన్ ధరలు (బ్రాయిలర్)

| లైవ్ | డ్రెస్డ్(విత్‌స్కిన్) | స్కిన్‌లెస్ |
|---|---|---|
| రూ. 97 | రూ. 164 | రూ. 174 |

## కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

| | |
|---|---|
| విశాఖపట్నం | 362–00 |
| విజయనగరం | 366–00 |
| శ్రీకాకుళం | 366–00 |

## బులియన్

విశాఖపట్నం

| | |
|---|---|
| బంగారం (24సి. 10గ్రా) | 30,430 |
| బంగారం (22సి. 10గ్రా) | 28,300 |
| వెండి కిలో | 41,500 |

## మీకోసం....

### మిలియన్ మార్చ్ మహిళలకోసం ప్రత్యేక బస్సులు

**విజయనగరం అర్బన్:** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు ప్రధాన డిమాండ్‌తో వచ్చేనెల ఒకటో తేదీన విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్ కార్యక్రమానికి జిల్లా నుంచి పయనం అవుతున్న మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ సంఘం (ఏపీసీపీఎస్ఈఎస్) జిల్లా అధ్యక్షుడు గంట శ్రీనివాసరావు ఒక ప్రకనటలో తెలిపారు. జిల్లాలోని బొబ్బిలి, పార్వతీపురం, విజయనగరం పట్టణాల్లో ఈ బస్సులు ప్రారంభం అవుతాయని, మహిళల విశ్రాంతి కోసం ముందుగా గృహవసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 500 మంది రైలు ప్రయాణాలకు సిద్ధమయ్యారని తెలిపారు. బస్సుల వివరాల కోసం అందుబాటులో ఉన్న ఏపీసీపీఎస్ఈ కార్యకర్తలను సంప్రదించాలని కోరారు.

## టీటీడీ సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

| | | |
|---|---|---|
| ఉచిత గదులు | – | 3 ఖాళీ |
| రూ.50 గదులు | – | 7 ఖాళీ |
| రూ.100 గదులు | – | 25 ఖాళీ |
| రూ.500 గదులు | – | 10 ఖాళీ |

**సేవలు**

| | | |
|---|---|---|
| సహస్రదీపాలంకరణ సేవ | – | 250 ఖాళీ |
| వసంతోత్సవం | – | 200ఖాళీ |
| ఆర్జిత బ్రహ్మోత్సవం | – | 230 ఖాళీ |

**బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం**

## బుల్లితెర

W

### సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

| | |
|---|---|
| ఉ.06.30 | నిరీక్షణ |
| ఉ.07.00 | న్యూస్ 360 |
| ఉ.07.30 | కేఎస్ఆర్ లైవ్ షో |
| ఉ.08.30 | రీజనల్ న్యూస్ |
| ఉ.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| ఉ.10.00 | సాక్షి న్యూస్ |
| ఉ.10.30 | స్క్రీన్‌ప్లే |
| మ.02.30 | న్యూస్ ఫీచర్ |
| సా.04.30 | మార్గం |
| సా.05.00 | స్పీడ్ న్యూస్ |
| సా.05.30 | ఉర్దూ న్యూస్ |
| రా.07.30 | పొలిటికల్ కారిడార్ |
| రా.08.00 | ఫోర్త్ ఎస్టేట్ |
| రా.09.00 | న్యూస్ 360 |
| రా.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| రా.10.30 | స్క్రీన్‌ప్లే |
| రా.11.30 | న్యూస్ ఫీచర్ |


### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



**మూవీస్ నౌ**
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




**హెచ్‌బీవో**
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్




**సోనీ పిక్స్**
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



**మా మూవీస్**
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



**జీ యాక్షన్**
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్



మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ లింగేశ్వరరెడ్డి

# తెలుగు భాష మహోన్నతమైనది

- డిప్యూటీ డిఈఓ లింగేశ్వరరెడ్డి

**విజయనగరంపూల్‌బాగ్:**

తెలుగు భాష మహోన్నతమైనదని డిప్యూటీ డీఈఓ లింగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం పూల్‌బాగ్ అయ్యప్పనగర్‌లో ఏపీ మోడల్‌స్కూల్, కాలేజీలలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన చరిత్రగల తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమలో భాగంగా రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ కార్యదర్శి జి త్రినాథరావు ఆధ్వర్యంలో అవధాని కట్టమూరి చంద్రశేఖర శర్మచే అష్టావధాన కార్యక్రమం ఏర్పాటైంది. తెలుగు భాష అంతరించిపోయే క్రమంలో దాన్ని ప్రాచీన ప్రక్రియలపై అవధానం వంటివి విద్యార్థులకు పరిచయం చేసి వారికి తెలుగుపట్ల అభిమానం, అభినయం కలిగి తెలుగు భాషను పరిరక్షించడానికి పూనుకోవాలన్నారు. మాతృభాషను కాపాడుకోవటం మనబాధ్యతని గుర్తుచేశారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ కె అప్పారావు, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జి శ్రీనివాసులు, సహాయ సంచాలకులు ఎం.జ్యోతికుమారి, ఏఓ జీఎస్ తారాదేవి, కళాశాలప్రిన్సిపల్ కె అప్పాజీ, వైస్ ప్రిన్సిపల్ ఎల్ఎస్తేరురాణి, కె గౌరి, ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

**సందడిగా తెలుగు భాషా దినోత్సవం**

**విజయనగరం అర్బన్:** పట్టణంలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వ విద్యాలయాల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని సం దడిగా జరి గాయి. తోటపాలెం ఎయిమ్ స్కూల్‌లో విద్యార్థులు తెలుగుభాషా ప్రాముఖ్యతను ప్రదర్శన రూపంలో వివరించారు. పుస్తకాలలో గిడుగు అక్షర ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ సూర్యారావు, ఏఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**నేషనల్ స్కూల్‌లో...**

పట్టణంలోని నేషనల్ స్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళాంశాలు అకట్టుకున్నాయి. ప్రముఖ సాహితీ వేత్త మానాపురం రాజాచంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ బి రామారావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ స్థాయిలో కూడా వాడుక భాషలోనే పాఠ్యాంశాలుండాలని, ఆ దిశగా ఉద్యమించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన 'పద్యానికి పట్టాభిషేకం' అనే నాటిక అలరించింది. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు ఎంవీఎన్ వెంకటరావు, పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

**గురజాడ స్కూల్‌లో...**

గురజాడ స్కూల్‌లో మంగళవారం జరిగిన తెలుగుభాషా దినోత్సవాన్ని వేడుకగా జరిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు గిడుగు రామ్మూర్తిపంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుభాషపై సదస్సు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూప, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఆర్ కృష్ణాజీ, ప్రధానోపాధ్యాయుడు శేఖర్ పాల్గొన్నారు.

**మహరాజా డిగ్రీ కళాశాలలో..**

మహరాజా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించారు. తెలుగు భాష మాధుర్యాన్ని తెలియజేసే శతకపద్యాలను విద్యార్థినులు ఆలాపించారు. ప్రిన్సిపాల్ ఎ.సత్యవతి, తెలుగు విభాగాధిపతి ఎన్ సూర్యకాంతి, అధ్యాపకురాలు ఆర్ శశికళ పాల్గొన్నారు.

**శ్రీచైతన్య పాఠశాలలో..**

శ్రీచైతన్య పాఠశాల ప్రాంగణంలో గిడుగు వెంకటరామమూర్తి 154వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాఠశాల రీజినల్ ఇన్‌చార్జ్ ఎం.రమణ, ప్రిన్సిపాల్ రాజేష్ కోరాడ, డీన్లు జామి చిన్నోడు, సత్యనారాయణ, తెలుగు విభాగ అధిపతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఆదిత్య డిగ్రీ కళాశాలలో..**

ఆదిత్య డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ కళాంశాలలో పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ దామోదరరావు, వైస్‌ప్రిన్సిపాల్ శర్మ, తెలుగు అధ్యాపకులు కె ఆదినారాయణ, పాల్గొన్నారు.

**నారాయణ స్కూల్లో..**

మూడులాంతర్ల జంక్షన్‌లోని నారాయణ స్కూల్‌లో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు తెలుగుభాష ప్రాముఖ్యతపై వక్తలు వివరించారు. డీన్ శేషు, ప్రిన్సిపాల్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

**ఓక్రిడ్జ్ స్కూల్‌లో..**

కొత్తఅగ్రహారంలో గల ఓక్రిడ్జ్ స్కూల్‌లో నర్సరీ విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా వేషధారణలతో ఆకట్టుకున్నారు. తొలుత తెలుగుతల్లి చిత్రపటం వందనం చేసి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తెలుగు గేయాలు, పద్యాలు ఆలాపించారు. పాఠశాల మేనేజర్ ప్రియదర్శిని, కో ఆర్డినేటర్ ఫాతిమాఓమర్ తదితరులు పాల్గొన్నారు.




కవుల వేషధారణలో నేషనల్ స్కూల్ విద్యార్థులు



ఓక్రిడ్జ్ స్కూల్‌లో విద్యార్థుల వేషధారణ



ఎయిమ్ స్కూల్‌ల్లో 'గిడుగు' అక్షరప్రదర్శన

## వినాయక భక్తులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**విజయనగరం పూల్‌బాగ్:** పట్టణంలోని పూల్‌బాగ్‌లో ఆప్కో కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న వినాయక మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండువేల మందికి అన్నదానం చేశారు. ఈ అన్నదానానికి మంగళవీధి, బిట్-1,2,3 ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వాళ్లె రాము నాయుడు, దాసరి అప్పారావు, యోగి, అట్టాడ ఈశ్వరరావు, ఎన్ సూరిబాబు, నక్కాన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ తెలుగు ఉపాధ్యాయులను నియమించాలి

**విజయనగరం ఫోర్ట్:** విజయనగరం మున్సిపాల్టీలో గల శాంతినగర్, బుచ్చన్న కోనేరు, హుకంపేట, అబాద్‌వీధిల్లోని పాఠశాలల్లో ఉర్దూ, తెలుగు ఉపాధ్యాయలను నియమించాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ కరీమ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొన్నేళ్లుగా ఈపాఠశాలల్లో ఉర్దు, తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల నియామకానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం!

**విజయనగరం టౌన్:** అనకాపల్లి నుంచి ఒడిశా రాష్ట్రం సిమిలిగూడ వైపు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ మంగళవారం వేకువజామున ఇళ్ల సముదాయంలోకి దూసుకు వచ్చింది. ట్రాఫిక్ పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి.. కలెక్టరేట్‌కు నుంచి కూతవేటు దూరంలో యూత్ హాస్టల్ ఎదురుగా ఉన్న గెంజిపేట పావనీనగర్‌లోకి వేకువజామున 4 గంటల సమయంలో మలుపును గమనించకపోవడంతో లారీ డ్రైవర్ రామారావు లారీని పక్కకు తిప్పేశాడు. దీంతో ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. అయితే ఆ స్తంభం వినియోగంలో లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. రహదారి పూర్తిగా దిగువకు ఉండడంతో లారీ దిగిపోయి సమీప ఇంటి గోడను ఢీకొంది. ముందుగా ఇనుప స్తంభం అడ్డుకోవడంతో సగం వేగం తగ్గి, ఇంటి గోడను ఢీకొని లారీ ఆగిపోయింది. ఆ ఇంటిని జిప్సంషీట్లు తయారుచేసే గోడౌన్‌లా వాడుతున్నారు. అందులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ట్రాఫిక్ ఎస్ఐ బి సాగర్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



స్తంభాన్ని, ఇంటిగోడను ఢీకొన్న లారీ

## మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా అనిత

విజయనగరం గంటస్తంభం: మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా బొబ్బిలి భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ అనితను నియమిస్తూ కలెక్టర్ వివేక్‌యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. రెగ్యులర్ కమిషనర్ సెలవులో ఉండడంతో ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ కనకమహాలక్ష్మికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. రోడ్ల విస్తరణ పనులు, కాలువులు నిర్మాణం పనులు కాస్తా మందకొడిగా సాగుతుండడం, మరో నెలరోజుల్లో విజయనగరం ఉత్సవాలు, పైడితల్లి అమ్మవారి పండగ ఉండడంతో పనుల్లో చురుకుదనం కోసం కనకమహాలక్ష్మి నుంచి అనితకు బాధ్యతలు బదలాయించారు. అనిత మంగళవారం వరకు జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓగా బాధ్యతలు నిర్వర్తించారు.

## రేపటిలోగా 'హౌస్‌ఫర్ ఆల్' వాయిదా చెల్లించాలి

**విజయనగరం మున్సిపాలిటీ:** హౌస్‌ఫర్ ఆల్ పథకంలో భాగంగా సారిపల్లి ఎన్‌టీఆర్‌నగర్‌లో నిర్మించే జీప్లస్-3 గృహ నిర్మాణాలకు అర్హత సాధించిన లబ్ధిదారులు ఈనెల 31లోగా కేటాయించిన ధరావత్తు మొత్తం చెల్లించాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కె కనకమహాలక్ష్మి తెలిపారు. పొడిగించిన గడువు ముగియకముందే డీడీల రూపంలో నిర్ణీత మొత్తాన్ని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అందజేయాలని కోరారు. గడువులోగా డీడీలు చెల్లించని వారి అర్హతను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

# సాక్షి క్లాసిఫైడ్స్

Education

**COACHING CENTRE**

■ **RRB IBPS - New Batch will Start** on Wednesday (30-8-17) Time: 9 to 12 Noon. **SURYA ACADEMY,** VZM. 9949003295, 8309963619 [S- 615969]

Real Estate

**PLOTS FOR SALE**



■**PLOTS FOR SALE at K.L. PURAM, Vizianagaram.** Suitable for Houses, Villas. Contact: 99892 07347, 96767 07060 [S- 608514]

Services

**BUSINESS OFFER**

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి – 91339 44326 & 91339 39826. [R-167]

**ASTROLOGY**

■శ్రీసాయి విజయదుర్గా జ్యోతిషాలయం (వర్మగారు) జ్యోతిష్యం. వాస్తు సాముద్రికము, సంఖ్యాశాస్త్రం ద్వారా మీ సంపూర్ణ భవిష్యత్ చెప్పగల గొప్ప ప్రతిభా వంతులు. విద్యా, ఉద్యోగం, వివాహం, సంతానం, వాస్తు మొదలగు దోషాలకు నివారణోపాయంకలదు. మీ జాతక పేరురిత్యా లక్కీరత్నాలు చెప్పగలరు. KLK రెసిడెన్సీ, 201, పాల్‌నగర్, 7వలైన్, VZM. 9848756941, 9701816658 [S - 608608]

**GOLD LOANS**



■లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1459]

**WEIGHT LOSS**

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]

Wanted

■ప్రముఖ **M.N.C లో** అవకాశం కలదు. P/Time / F/Time. Any Qualification, Age: 18+, Contact: N.SrinivasaRao, 9502727343, 7730904343 [S- 2564]

■**CHALIX MICRONS INDIA Pvt. Ltd Boddavara.** Junior Accountant,Account ant&Tally Experience.Candidates 4Nos Requirement Urgently. Email: naveen @chalixmicrons.com. 9618781103 [S- 608609]

■ విజయవాడలోని ప్రముఖడిజిటల్ కలర్ ల్యాబ్ కు పార్వతీపురం, బొబ్బిలి, సాలూరులలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీ యమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-609]

■ ఉద్యోగ మేళా! ఇండియన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ VZM, SKLMలో ఉద్యోగాలు. అ:10-డిగ్రీ, డిప్లొమా, జీ:5000,శిక్షణతర్వాత B.M.గా18,000+బైక్, నో ఫీ, ఫ్రీవసతి, ఇంటర్వ్యూ ఈ రోజు,రేపు. 9010420209. [T-863195]

■విజయనగరంలో రింగ్‌రోడ్‌లోగల ఇంట్లో పనిచేయుటకు ఆడవారు ఇద్దరు కావలెను. ఒక్కొక్కరికి 3,000/- + రూమ్ ఇవ్వబడును ఫోన్ : 70363 50422, 92466 77911 [V- 372]





## పాడి-పంట

# జీవ నియంత్రకాలు..

# తెగుళ్లకు చెక్ పెట్టే కారకాలు..

● సూడోమోనాస్ గడ్డిజాతితో తెగుళ్ల నివారణ

**విజయనగరం ఫోర్ట్:** జీవ నియంత్రకాలు తెగుళ్లని నివారించే కారకాలు అని వ్యవసాయ సహాయ సంచాలకుడు నాగభూషణరావు తెలిపారు. ఈ మేరకు ఆయన వాటి వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి పలు విషయాలు వెల్లడించారు.

**జీవ నియంత్రకాల రకాలు..**

వీటిలో రెండు రకాలు ఉన్నాయి. వీటిలో ఒకటి సూడోమోనాస్ ఫోర్‌సెన్స్ (బ్యాక్టీరియా), రెండోది ట్రైకోడెర్మా విరిడి (శిలీంధ్రం).

**సూడోమోనాస్‌తో తెగుళ్ల నివారణ..**

గడ్డి జాతి పంటలైన వరి, రాగులు, గోధుమ, తృణధాన్యాల పంటల్లో వచ్చే పొడ, అగ్గి తెగుళ్లను ఇది సమర్థవంతంగా నివారిస్తుంది.

**విత్తన శుద్ధి..**

కేజీ వరి విత్తనాలకు 8 గ్రాముల సూడోమోనాస్ మందు చొప్పున 30 కేజీల వరి విత్తనాలకు 240 గ్రాముల మందు వాడాలి. ఈ మందుకు 250 మిల్లీ లీటర్ల నీరు కలిపి 6 గంటల పాటు నీడలో ఆరబెట్టాలి. తర్వాత వాటిని విత్తుకోవాలి. దీని వల్ల వరిలో వచ్చే అగ్గి, పొడ తెగుళ్లను 20 నుంచి 30 రోజుల వరకు రాకుండా కాపాడొచ్చు. ఒక వేళ ఆ తెగుళ్ల సోకితే సూడోమోనాస్ మందును లీటర్ నీటిలో 5 గ్రాముల చొప్పున వేసి పిచికారీ చేయాలి.

**రూ. 75కే 500 గ్రాముల మందు..**

సూడోమోనాస్ ఫోర్‌సెన్స్ 500 గ్రాముల మందు ధర రూ.75. మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో లభిస్తుంది. విజయనగరం పట్టణంలోని దండు మారమ్మ కల్యాణ మండపం ముందు ఉన్న జీవ నియంత్రణ ప్రయోగశాల వద్ద ఈ మందు దొరుకుతుంది. పొలంబడి, జాతీయ ఆహార భద్రత పథకం, సేంద్రీయ పథకం లబ్ధిదారులకు మాత్రం వ్యవసాయశాఖ 100 శాతం రాయితీపై అందిస్తోంది.

**ట్రైకోడెర్మా విరిడి (శిలీంధ్రం)..**

ట్రైకోడెర్మా సహజ సిద్ధంగా నేలలో లభించే, పంటలకు మేలు చేసే ఒక శిలీంధ్రం. మెట్ట పంటలైన కొబ్బరి, సపోట, మామిడి, అరటి, పత్తి, మిరప, కూరగాయలు, కంది, శనగ, పసుపు, అల్లం, ఉల్లి , వెల్లుల్లి వంటి పంటలను ఆశించి నష్ట పరిచే వేరు కుళ్లు, ఎండు తెగులు, కాండం కుళ్లు, మాగుడు వంటి ఎన్నో రకాల తెగుళ్లను ట్రైకోడెర్మా కారకం సమర్థవంతంగా నివారిస్తుంది.

**విత్తన శుద్ధి..**

10 గ్రాముల ట్రైకోడెర్మాను ఒక లీటర్ ఆవుపేడతో కలిపి ఒక కిలో విత్తనానికి పట్టించి, నీడలో అరబెట్టాలి. ఆరిన తర్వాత విత్తుకోవాలి.

**నారుమళ్ల యాజమాన్యం..**

ఒక లీటర్ నీటిలో 10 గ్రాముల ట్రైకోడెర్మా చొప్పున కలిపి నారు కోసం తయారు చేసిన మళ్లలో మట్టి పూర్తిగా తడిచేలా పోయాలి. తర్వాత విత్తనం చల్లుకోవాలి.

**నేలలో ఉపయోగించడం..**

ఒక కిలో పొడి మందును 80 నుంచి 100 కిలోల బాగా మాగిన పశువుల ఎరువుతో గానీ, కంపోస్టుతో గానీ కలపాలి. దాన్ని కాస్త పలుచగా చేసుకుని సరిపడనంత నీరు చిలకరించాలి. ఆ తర్వాత గోనె సంచితో కప్పి ప్రతీ 2,3 రోజులకు ఒకసారి నీరు చిలకరిస్తూ సరిపడా తేమ ఉండేట్లు చూడాలి. మూడు రోజులకు ఒకసారి కలియబెట్టాలి. దీని వల్ల 15 రోజులకు ట్రైకోడెర్మా బాగా అభివృద్ధి చెందుతుంది. 100 కిలోల ఎరువుతో తయారుచేసుకున్న ట్రైకోడెర్మాను ఒక ఎకరం దుక్కిలో వేసుకోవాలి.

**ఖరీదు రూ.50 మాత్రమే..**

ట్రైకో డెర్మా 500 గ్రాముల ప్యాకెట్టు ధర రూ. 50 మాత్రమే. పొలంబడి, జాతీయ ఆహార భద్రత పథకం, సేంద్రీయ పథకం లబ్ధిదారులకు 100 శాతం రాయితీపై అందిస్తారు. మిగిలిన రైతులు కొనుగోలు చేయాలనుకుంటే విజయనగరం పట్టణంలోని ఉన్న జీవ నియంత్రణ ప్రయోగశాలలో పొందొచ్చు.




ట్రైకోడెర్మా విరిడి ప్యాకెట్టు

**ఉపయోగాలు..**

ట్రైకోడెర్మాను ఉపయోగించడం వల్ల దీర్ఘకాళిక ప్రయోజనాలను పొందొచ్చు. ఒకసారి ఉపయోగించిన ట్రైకోడెర్మా భూమిలో వృద్ధి చెందడం వల్ల కాలంతో పాటు తెగుళ్ల నివారణ శక్తి అధికం అవుతుంది. ట్రైకో డెర్మా ఉత్పత్తి చేయు కొన్ని పదార్థాలు భాస్వరాన్ని, సూక్ష్మపోషకాలను ఉత్పత్తి చేయడం ద్వారా మొక్కల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. గడ్డిజాతి మొక్కల్లో వేర్ల సంఖ్యను, లోతైన వేర్లను ఎక్కువ చేసి నీటి ఎద్దడిని మొక్క తట్టుకుని నిలబడేలా చేస్తుంది. భూమిలో పోషకాల లభ్యతకు, మొక్క పెరుగుదలకు తోడ్పడుతుంది. సూడోమోనాస్, ట్రైకోడెర్మా కారకాలను వినియోగించడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడదు. పిచికారీ చేసే రైతులకు హాని ఉండదు. మోతదుకు మించి పంటలకు వేసినా నష్టం రాదు. రసాయనిక పురుగు మందుల ఖర్చు తగ్గుతుంది. తక్కువ ఖర్చుతో తెగుళ్లను నివారించవచ్చు

## జెరూసలేం యాత్రకు ఆర్థిక సాయానికి దరఖాస్తులు

**విజయనగరం కంటోన్మెంట్:** క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జెరూసలేం యాత్రకు ఆర్థిక సహాయాన్ని అందిచేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఎం అన్నపూర్ణమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని క్రైస్తవ మైనార్టీల జెరూసలేం యాత్రకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ యాత్ర 8 రోజులు, 7 రాత్రులుగా నిర్ణయించినట్లు వివరించారు. యాత్రకు రూ.87, 309 ఖర్చుగా నిర్ణయించామన్నారు. దరఖాస్తుదారుల వార్షిక ఆదా యం రూ.3 లక్షల లోపు ఉంటే వారికి ప్రభుత్వం తరపున రూ.40 రాయితీ ఇస్తామన్నారు.

మిగిలిన మొత్తం రూ.47,309 యాత్రికులే భరించాలన్నారు. 3 లక్షల వార్షికాదాయం దాటి ఉంటే రూ.20వేల రాయితీ ఇస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారై, క్రిస్టియన్ సర్టిఫికెట్‌ను తహసీల్దార్ నుంచి పొంది ఉండాలన్నారు. టెన్త్ టీసీ కానీ బాప్టిస్టు సర్టిఫికెట్ కానీ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన 50 ఏళ్లు దాటిన వారికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. దరఖాస్తు చేసుకునే నాటికి కనీసం రెండేళ్ల చట్టబద్ధమైన పాస్‌పోర్టు కలిగి ఉండాలని తెలిపారు. యాత్రికుల జట్టులో కనీసం 45 నుంచి 100 మంది ఉంటారన్నారు. సెప్టెంబర్ 30 లోగా క్రిస్టియన్ మైనార్టీస్ డాట్ ఏపీ డాట్ ఎన్ఐసీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో కోరిన అన్ని పత్రాలను జత చేసి 'ఏపీ క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ప్లాట్ నంబర్ – 503, టీజీ ప్లాజా, మణిపాల్ హాస్పిటల్ ఎదురుగా, తాడేపల్లి, ఎన్‌హెచ్–5, గుంటూరు' అడ్రసుకు పంపించాలని పేర్కొన్నారు. వివరాలకు 18004251068 టోల్‌ఫ్రీ, 08645–27408, 69, 7396284529, 9963478972, 08922–230250 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**విజయనగరం ఫోర్ట్ :** 60 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ల (మేల్) నియామకానికి సంబంధించి మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నోటీస్ బోర్డులో ఉంచామని, అభ్యంతరాలు ఉన్నవారు తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సి.పద్మజ తెలిపారు. 7 రోజుల్లోగా అభ్యంతరాలను వివరించాలన్నారు.

## నీట మునిగిన పంటను కాపాడుకోండి ఇలా..

**విజయనగరం ఫోర్ట్:** మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు నీట మునిగాయి. వాటిని కాపాడుకోవడం గురించి ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ కె.లక్ష్మణ్ వివరించారు.

**వరిపంట..**

పెరుగుదల దశలో ఉన్న పంట మునిగితే పొలంలో ఉన్న నీటిని వీలైనంత త్వరగా బయటకు తీసేయాలి. ఎకరానికి 30 కేజీల యూరియా, 15 కేజీల పొటాష్ పైపాటుగా వేయాలి. పాము పొడ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున దాని నివారణ కోసం ప్రాపికొనజోల్ 1 ఎంఎల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**కంది..**

పొలంలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తీసేయాలి. 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

**మొక్కజొన్న..**

పొలంలో ముంపునీటిని వీలైనంత త్వరగా బయటకు పంపాలి. ఎకరానికి 50 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్‌ను పైపాటుగా వేయాలి. కాండం తొలచుపురుగు, ఆకు ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంది. దాని నివారణకు 400 ఎంఎల్ ప్రాపికొనజోల్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

# భారం.. వ్యవసాయం...


దుప్పాడలో ట్రాక్టర్‌తో దమ్ము పడుతున్న దృశ్యం

**వ్యవసాయం కాస్త వ్యయ సాయంగా మారుతోంది. ఏటా ధరలు పెరిగిపోవడంతో సాగు భారమవుతోంది. ముఖ్యంగా కూలీ ధరలు పెరిగిపోవడంతో రైతులు సాగు చేయడానికి అవస్థలు పడుతున్నారు. ఆదాయం కంటే పెట్టుబడే అధికమవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలం కష్టించినా రైతులకు ఫలితం దక్కడం లేదు. దీనికి తోడు ప్రకృతి కరుణించకపోవడంతో రైతులు ఏటా నష్టాల బారిన పడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వాలు సకాలంలో పరిహారం ఇచ్చి రైతులను ఆదుకున్న దాఖలాలు లేవు. మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తుండడంతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. వరుణుడు కరుణించాడన్న ఆనందం కంటే కూలీ ధరలు పెరగడం రైతులను ఆందోళనకు గురి చేస్తుంది.**

- ఏటా పెరుగుతున్న సాగు ఖర్చులు
- రెట్టింపైన కూలీ ధరలు
- అన్నదాతకు ఏటా నష్టాలే...

**విజయనగరం ఫోర్ట్:** జిల్లాలో అధిక శాతం వ్యవసాయంపై ఆధారపడ్డ కుటుంబాలే. జిల్లా మొత్తంగా అన్ని పంటలు కలిపి 1,92,213హెకార్లలో సాగవుతున్నాయి. జిల్లాలో ప్రధాన పంట అయిన వరి సాధారణ విస్తీర్ణం 1,18,812 హెక్టార్లలో సాగువుతుందని అధికారులు భావిస్తున్నారు. మిగిలిన విస్తీర్ణంలో మొక్కజొన్న, శనగ, గోగు, చెరుకు, నువ్వులు, పత్తి, అపరాలు, చిరుధాన్యాలు ఉన్నాయి.

### పెరిగిన ధరలు...

కూలీ రేట్ల నుంచి విత్తనాలు వరకు అన్ని ధరలు పెరిగాయి. ధరలు పెరిగినప్పటికి ఆదాయం మాత్రం పెరగడం లేదు. బ్యాంకులు, ప్రైవేటు వ్యాపారులు వద్ద తీసుకున్న అప్పులు తీర్చలేని స్థితిలో ఉన్నారు.

### విత్తనాలు ధరలు..

జిల్లాలో 90 శాతం మంది రైతులు పంటలకు కావాల్సిన విత్తనమంతా ఏపీ సీడ్స్ విత్తన దుకాణదారులు వద్ద కొనుగోలు చేస్తుంటారు. ఈ ఏడాది వరి విత్తనాల ధరలు పెరిగాయి. 30 కిలోల బస్తా విత్తనాలు బస్తాకు రకాలను బట్టి రూ.50 నుంచి రూ.100 వరకు పెరిగింది.

### పెరిగిన దుక్కి రేట్లు...

పంటలు వేయాలంటే ముందుగా చేయాల్సింది పొలం దున్నడమే. అప్పటి నుంచి రైతులకు కష్టాలు మొదులవుతున్నాయి. పశు సంపద నానాటికి తగ్గడం, డీజిల్ ధరలు పెరిగిపోతుండడంతో దుక్కిరేట్లు పెరిగిపోయాయి. గతంలో ట్రాక్టర్‌తో దున్నడానికి గంటకు రూ.600 తీసుకుంటే ఇప్పుడు రూ.700 నుంచి రూ.800 వరకు తీసుకుంటున్నారు. పశువులతో దున్నడానికి , దమ్ము పట్టడానికి గతంలో రైతులకు భోజనం, ఎడ్లకు దాణా పెట్టి రోజుకి రూ. 300 ఇచ్చేవారు. ఇప్పుడు రూ.500 ఇస్తున్నారు.

### కూలలీది అదే పరిస్థితి..

కూలీ ఖర్చులు గతంతో పోలిస్తే భారీగా పెరిగాయి. రైతు కుటుంబంతో పాటు కూలీలను పెడితేగాని సాగు సాఫీగా జరగడం కష్టంగా ఉంది. గతంలో ఆడవారికి రూ.200 మగవారికి రూ. 300 ఇచ్చేవారు. ఇప్పుడు ఆడవారికి రూ.400, మగవారికి రూ.500 వరకు ఇస్తే గాని పనులకు రాని పరిస్థితి. దీనికి తోడు కూలీలకు భోజనం పెట్టాల్సిన పరిస్థితి.

### వ్యవసాయం కష్టమే...



వ్యవసాయం చేయడం కష్టంగా ఉంది. ఇంటిల్లా పాది కష్టించినా నోటికి ఐదు వేళ్లు వెళ్లలేని పరిస్థితి. పెట్టిన పెట్టుబడి చేతికి అందకుండా పోతుంది. కూలీల కొరత వేధిస్తుంది. దున్నడానికి, దుక్కి పట్టడానికి, నాట్లు, ఉభాలు వేయడానికి కూలీలు అవసరం. వారిని బ్రతిమాలడినా రావడం లేదు.

*–గండి శ్రీను, రైతు, పెదవేమలి*

### రూ.400 ఇస్తేనే...



గత ఏడాది రూ.200 ఇస్తే మహిళా కూలీలు వచ్చేవారు. ఈ ఏడాది రూ.400 ఇచ్చినా కూలీలు రావడం లేదు. భోజనం పెట్టుకుని కూలీ రూ.500 ఇమ్మంటున్నారు. ఇతర గ్రామాలు నుంచి వచ్చే వారికి అయితే ఆటో చార్జీలు కూడా ఇమ్మంటున్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలు వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాదు. *–రొంగలి కృష్ణ, రైతు, పెదవేమలి*

## బొబ్బాదిపేటలో చోరీ

**విజయనగరం టౌన్:** పట్టణలోని బొబ్బాదిపేటలో అక్షర సాయి స్కూల్ పక్కన ఎమ్.రాజేష్ అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చొరబడి నగదు, ఆభరణాలు ఎత్తుకెళ్లారు. వన్‌టౌన్ అవుట్ పోస్టు పోలీసులందించిన వివరాలు..బొబ్బాదిపేటలో నివాసముంటున్న ఎమ్.రాజేష్ ఇంట్లో ఎప్పటిలానే రాత్రి పడుకున్నారు. వేకువజామున లేచి చూసేసరికి బీరువాలో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బీరువాలో ఉండాల్సిన మూడు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు మాయమైంది. వెంటిలేటర్ ద్వారా దొంగలు ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు నిర్ధారించారు. వన్‌టౌన్ అవుట్ పోస్టు ఎస్‌ఐ బి.లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీపీఎస్ రద్దుపై అసెంబ్లీలో తీర్మానానికి డిమాండ్


నిరసన దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న ఎస్‌టీయూ నాయకులు

**విజయనగరం అర్బన్:** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు తీర్మానాన్ని తక్షణమే అసెంబ్లీలో ఏకగ్రీవంగా అంగీకరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కలెక్టరేట్ ఎదుట మంగళవారం నిర్వహించిన నిరసన దీక్షా శిబిరంలో జిల్లా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా లక్షా 70 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు భద్రత లేని ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. నెలనెలా జీతాల నుంచి మినహాయిస్తున్న వేతనాలు షేర్ మార్కెట్‌లో పెట్టి జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీపీఎస్ రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నినాదాలు చేసి, వినతిపత్రాన్ని కలెక్టర్‌కి అందజేశారు. కార్యక్రమంలో ఐఏటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.కృష్ణంరాజు, సంఘం జిల్లా అధ్యక్షుడు కె.జోగారావు, ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్, ఆర్థిక కార్యదర్శి ఎస్ఎస్ దొర, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మురళీ, జిల్లా కార్యదర్శి సిహెచ్.సూరిబాబు, సీపీఎస్ నాయకులు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెదంకలాం కాలువకు గండి

**బలిజిపేట రూరల్:** పెదంకలాం కాలువలో నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో సోమవారం రాత్రి కాలువకు గండి పడింది. కాలువ 10.10కిలోమీటరు వద్ద ఉన్న అండర్ టన్నల్ దగ్గర ఉండే బొంగ పెద్దదయి నీటి ఉధృతి ఎక్కువ కావడంతో కాలువకు గండి పడింది. దీంతో నీరు ఆయకట్టు భూముల నుంచి ప్రవహిస్తున్నది. కాలువ పనులు చేసేటపుడు కాంట్రాక్టర్లు దీనిని సరి చేయకపోవడంతో గట్టుకు గండి పడిందని ఆయకట్టు రైతులు ఆందోళనలు చెందుతున్నారు. గతంలో ఇక్కడ బొంగ ఉందని దాని వల్ల దిగువ భూములకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయకట్టు రైతులు కె.అప్పన్న, జగన్నాధం, మూర్తి, దాలినాయుడు తదితరులు ఇరిగేషన్ అధికారులకు, నీటి సంఘం చైర్మన్లకు, ప్రాజెక్టు చైర్మన్‌కు తెలియజేసినా ఎవరూ పట్టించుకోలేదని ఆయకట్టు రైతులు తెలిపారు. ఇరిగేషన్ ఏఈ వేణుగోపాలనాయుడు గండి వద్ద తాత్కాలికంగా ఇసుక బస్తాలను వేయించి కొంతమేర నీటి ప్రవాహాన్ని నిలువరించే చర్యలు చేపట్టారు.


గండికి తాత్కాలికంగా అడ్డువేసిన బస్తాలు

## మూడడ్ల బందకు గండి


సీతానగరం: మూడడ్ల బందకు పడిన గండి

**సీతానగరం:** మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రంగంపేటలో మూడడ్ల వాని బంద గట్టుకు గండి పడడంతో రోడ్డు కోతకు గురైంది. సోమవారం ఉదయం వీఆర్ఎస్ ద్వారా విడుదలయ్యే నీటితో పాటు కురిసిన వర్షపు నీటితో మూడడ్ల బందలో నీరు అధికంగా చేరింది. నీరు మళ్లించడానికి దారి లేకపోవడంతో గట్టుకు గండి పడింది. ఈ నేపథ్యంలో బందలో నీరంతా ప్రవహించడంతో అనంతరాయుడుపేట, రంగంపేట గ్రామాల మధ్య రహదారి కూడా కోతకు గురైంది. సర్పంచ్ వై.సోములక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్తులు నీటిని అదుపు చేయడానికి చర్యలు చేపట్టారు.

## మాతృభాష తల్లితో సమానం

- పీటీసీ ప్రిన్సిపాల్ రాజశిఖామణి


సుబ్బారావును సత్కరిస్తున్న దృశ్యం

**విజయనగరం మున్సిపాలిటీ:** మాతృభాష మాతృమూర్తితో సమానమని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని శారదా విద్యా పీఠంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాతృభాష అమ్మ చేతి గోరుముద్ద కన్నా గొప్పదని, తేనె కన్నా, జున్ను కన్నా మధురమైనదన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పివిఎల్.సుబ్బారావు మాట్లాడుతూ ప్రథమ భారతీయ భాషా శాస్త్రవేత్త గిడుగు రామ్మూర్తి మన తెలుగు వాడైనందుకు మనందరం గర్వించాలన్నారు. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా... నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్ని మరచిపోరాదన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావును సమితి అధ్యక్షుడు గురుప్రసాద్ , బవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, వాకర్స్ క్లబ్ గవర్నర్ కింతలి ఎర్నాయుడు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.శ్రీనివాసరావు, మజ్జి కాంతారావు, ఎం.సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 18న చలో విజయవాడ


మాట్లాడుతున్న కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్

**విజయనగరం పూల్‌బాగ్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేబుల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబరు 18న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దానిని విజయవంతం చేయాలని కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.సురేష్ పిలుపునిచ్చారు. స్థానిక కెఎల్.పురంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉపాధి కోసం కేబుల్ ఆపరేటర్లు పని చేస్తున్నారని, వారి జీవనోపాధికి నష్టం కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని అన్నారు. కేబుల్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలకు కేబుల్ ఆపరేటర్లు సహకరిస్తున్నారని గుర్తు చేశారు. సమావేశంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సీతారామరాజు, అరసాడ నారాయణరావు, గౌరవాధ్యక్షులు రెడ్డి శంకర్రావు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## గోరఖ్‌పూర్ నరమేధం ఘోరం

- ఏపీఎం ఎస్‌ఆర్‌యూ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్

**విజయనగరం పూల్‌బాగ్:** గోరఖ్‌పూర్ నరమేధానికి కారణమైన ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలని ఏపీఎం ఎస్‌ఆర్‌యూ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీఓ హోమ్‌లో ప్రజారోగ్య వేదిక, ప్రజారోగ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గోరఖ్‌పూర్ చిన్నారుల నరమేధానికి కారణమైన ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రజా సంఘాలు సమావేశంలో పాల్గొని ముందుగా గోరఖ్‌పూర్ పసికందుల మృతికి సంతాపం తెలియజేశాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ గోరఖ్‌పూర్ ఉదంతానికి యూపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని తీర్మానించామని తెలిపారు. చిన్నారుల ప్రాణాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలే హరించివేశాయన్నారు. దేశ పాలకులు అనుసరిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలను అభివృద్ధి చేయాలన్నారు. ప్రజలు, ప్రజా సంఘాలు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరి క్షించడంలో అప్రమత్తత పాటించాలన్నారు. సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు ఎస్‌విఆర్.కృష్ణారావు, ఎస్.లక్ష్మణరావు, పిఆర్. ప్రభావతి, కె.సురేష్‌కుమార్, మాధవి, జ్యోతిర్మయి, వెంకటరత్నం, బాలరాజు, జి.అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.



చెరువు కాదు.. కోమటిపల్లి-కేఎస్‌పురం మెటల్ రోడ్డు

కుండపోత వర్షాలు కలవరం సృష్టిస్తున్నాయి. రహదారులు చెరువుల్ని తలపిస్తున్నాయి. గోతులు ప్రమాదకరంగా పరిణమించాయి. గండ్లతో పంట పొలాలు జలమయమయ్యాయి. గ్రామీణుల రాకపోకలకు విఘాతం కలిగిస్తున్నాయి. శిథిల గృహాలు కూలిపోతున్నాయి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు ప్రారంభించాలన్న వినతులు బాధితుల నుంచి వినిపిస్తున్నాయి.

-సీతానగరం

- చెరువుల్ని తలపిస్తున్న బీటీ రోడ్లు
- ప్రమాదకరంగా గోతులు
- రాకపోకలకు గ్రామీణుల అవస్థలు
- నీట మునిగిన వరి చేలు

సీతానగరం మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులను తలపించేలా రోడ్లు తయారయ్యాయి. దీంతో రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడికి వెళ్లేందుకు వీల్లేకపోవడంతో విలవిల్లాడిపోతున్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల రోడ్లన్నీ గోతుల మయమైనా ఇంతవరకూ మరమ్మతులు ప్రారంభించలేదు. బొబ్బిలి మండలం కోమటిపిల్లి-పూనుబుచ్చిం పేట బీటీ, మెటల్‌రోడ్లు, కె.సీతారాంపురం-రంగంపేట, రాష్ట్రీయ రహదారిపై కాశీపేట కూడలి నుంచి పణుకుపేట మీదుగా కె.సీతారాంపురం బీటీరోడ్లు గోతులమయమయ్యాయి. వెంకటాపురం-లక్ష్మీపురం, రాష్ట్రీయ రహదారిపై ఏగోటివలస కూడలి-గాదెలవలస, అంటిపేట-ఆర్.వెంకంపేట గ్రామాల రోడ్డు పాడైపోయినా ఇంతవరకూ పట్టించుకోలేదు. రంగంపేట సమీపంలో మునిగిన 5 ఎకరాల వరిచేనులో నీరు చేరడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

# వానలతో అధ్వానం



ప్రమాదకరంగా రంగంపేట బీటీ రోడ్డు



పణుకుపేట సమీపంలో బీటీరోడ్డుపై గోతులు



పణుకుపేట వద్ద నీట మునిగిన వరి చేను

## గలగలా చంపావతి



వంతెన వద్ద నిండుగా ప్రవహిస్తున్న చంపావతి నది



రామతీర్థం కాజ్‌వే వద్ద ఉధృతంగా ప్రవాహం

**నెల్లిమర్ల:** జిల్లాలోనే అతిపెద్ద నది చంపావతి ఎట్టకేలకు జలకళ సంతరించుకుంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నది నిండుగా ప్రవహిస్తోంది. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైన మూడు నెలల తర్వాత కూడా నదిలో నీరు చేరలేదు. పదిరోజుల క్రితమే నదిలో కాస్త నీరు చేరింది. నాలుగు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలతో రోజురోజుకూ ప్రవాహం పెరుగుతోంది. మంగళవారానికి ప్రవాహం మరింత పెరిగింది. రెండు ఒడ్లను తాకుతూ ప్రవాహం సాగుతోంది. దీంతో కుమిలి కాలువ కూడా నీటితో నిండుగా ప్రవహిస్తోంది. ఈ ఏడాదికి ఇదే పెద్ద ప్రవాహమని స్థానికులు చెబుతున్నారు.



జియ్యమ్మవలస మండలం చినబుడ్డిడిలో నీటమునిగిన పంటపొలాలు



కొమరాడ మండలంలో గండి కొట్టిన గట్లపై వరిచేనుతో దీనంగా రైతులు

## 'గండి'.. చూసి నడవండి



పెదనడిపల్లి రోడ్డుపై గండి

**చీపురుపల్లి రూరల్:** పెదనడిపల్లి గ్రామానికి వెళ్లే తారు రోడ్డుకు గండి ఏర్పడింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పెదనడిపల్లి గ్రామానికి దగ్గరగా ఉండే రహదారి మధ్యలో గండి ఏర్పడి రాకపోకలకు ఆటంకం కలిగిస్తోంది. ప్రస్తుతానికి గండి వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా స్థానికులు రాళ్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున తక్షణం మరమ్మతులు ప్రారంభించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

### చదువుకు విఘాతం

కోమటిపిల్లి రోడ్డు గోతులమయం కావడంతో సకాలంలో కళాశాలలు, పాఠశాలలకు వెళ్లలేకపోతున్నాం. ఈ గ్రామాల నుంచి 30 మంది విద్యాలయాలకు వెళ్తుంటాం. రోడ్డు బాగోలేక చదువు కుంటుపడుతోంది.

– ఆర్.నవీన్, ఇంజనీరింగ్ విద్యార్థి, కేఎస్ పురం, సీతానగరం మండలం

### నడవలేకపోతున్నాం

రాళ్లు తేలి, గోతులమయమైన బీటీ రోడ్డుపై నడవలేక ఇబ్బంది పడుతున్నాం. రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని గత ఎన్నికల నుంచి పాలకులు చెబుతున్నా ఇంతవరకూ అమలు కాలేదు. ద్విచక్రవాహనాలు వెళ్లడానికి అవస్థలు పడుతున్నాం. తక్షణమే రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు చేయాలి.

– ఎ.శివున్నాయుడు, రంగంపేట, సీతానగరం మండలం





కురుపాం మండలం మొండెంఖల్‌లో కూలిన రేకుల ఇల్లు

### కూలిన రేకుల ఇల్లు

కురుపాం:

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొండెంఖల్ గ్రామానికి చెందిన పెద్దింటి రవి రేకుల ఇల్లు, మట్టిగోడలు నానిపోవడంతో మంగళవారం ఉదయం పూర్తిగా కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సర్పంచ్ ఇంటికుప్పల గోరీశం కరరావు కూలిన ఇల్లును పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించారు.

# నెరవేరని చిలకల గెడ్డ!

పదిహేను గ్రామాలు.. ఆరు వేల ఎకరాలు.. పైరుకు ఊపిరి పోయవచ్చు. పసిడి పంటలు పండించవచ్చు. అన్నదాతకు అండగా నిలవొచ్చు. కావలసింది పాలకుల కార్యాచరణ. అదే ఉంటే.. చిలకలగెడ్డ ఎప్పుడో పూర్తిస్థాయి జలాశయంగా మారేది. వర్షాధారంపై పండించాల్సిన అగత్యం తప్పేది. ఆంగ్ల పాలకుల హయాంలోనే బీజం పడిన చిలకల గెడ్డ జలాశయం ఇన్నేళ్లయినా కార్యరూపం దాల్చలేదు. దివంగత నేత వైఎస్ ముందుకొచ్చినా ఆయన హఠాన్మరణంతో హామీ అమలు కాలేదు.

– శృంగవరపుకోట రూరల్

- చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టంపై నిరాదరణ
- అటకెక్కిన జలాశయం నిర్మాణ హామీ
- ఆక్రమణలతో పొలాలకు అందని నీరు
- అభివృద్ధి చేస్తే ఆరువేల ఎకరాలకు అండ
- చోద్యం చూస్తున్న అధికారులు, పాలకులు




అభివృద్ధికి నోచని చిలకలగెడ్డ ఆనకట్ట

ఆంగ్ల పాలకుల హయాంలో చిలకల గెడ్డ ఆనకట్టకు బీజం పడింది. స్వాతంత్ర్యానంతరం 1957లో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చిలకలగెడ్డ గిరిజన గ్రామ సమీపంలో ఆనకట్ట నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేసారు. అనంతర కాలంలో తాటిపూడి జలాశయం నిర్మాణం ప్రారంభం కావటంతో చిలకలగెడ్డ మరుగున పడింది. చిలకలగెడ్డ సిస్టంను జలాశయంగా అభివృద్ధి చేస్తే తాటిపూడి జలాశయానికి నీటి లభ్యత తగ్గిపోతుందని నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించటంతో ప్రతిపాదనలు నిలిచిపోయాయి.

## వైఎస్ వరమిచ్చినా..

అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అకాల మరణంతో ఆ ప్రతిపాదన మరుగున పడిపోయింది. ఇప్పుడున్న ఆనకట్ట సిస్టం, కాలువలను పూర్తిస్థాయిలో మెరుగు పరిస్తే 15 గ్రామాల పరిధిలో 6వేల ఎకరాలకు సమృద్ధిగా సాగునీటిని అందించవచ్చని ఈ ప్రాంత రైతులు స్పష్టం చేస్తున్నారు.

## ఆక్రమణలతో అందని నీరు

చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టం సాగునీటి కాలువలు మండల పరిధిలో ఎక్కడ పడితే అక్కడ ఆక్రమణలకు గురికావటంతో సుమారు 45 చెరువులకు నీటి లభ్యత కరువవుతోందని కిల్తంపాలెం, ముకుందపురం, పెదఖండేపల్లి, విశ్వనాధపురం, కృష్ణాపురం, పోతనాపల్లి, ధర్మవరం, మామిడిపల్లి, మధుపాడ తదితర గ్రామాల ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టంను అభివృద్ధి చేయకపోవటంతో ఎప్పటికప్పుడు రైతులందరూ కలిసి శ్రమదానంతో ఇసుక బస్తాలు పేర్చి నీటిని కాలువల వైపు మళ్లించాల్సి వస్తోంది. ఇప్పటికైనా చిలకల గెడ్డ ఆనకట్ట సిస్టంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి కబ్జా అయిన కాలువ భూములను నీటిపారుదల శాఖాధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

చిలకలగెడ్డ నీరు వృథా కాకుండా శ్రమదానంతో మళ్లిస్తున్న రైతులు →



### ఆక్రమణలే అడ్డంకి



చిలకలగెడ్డ పాత ఆనకట్ట సిస్టం అభివృద్ధికి పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయాలి. కాలువ భూములు ఆక్రమణలకు గురవడంతో చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టం నుంచి లింక్ చెరువులకు నీరు సరిగ్గా ప్రవహించడం లేదు. ఆనకట్ట దిగువున 350 ఎకరాల విస్తీర్ణంలో కంచివాని చెరువుతో పాటు మరో 44 చెరువులున్నాయి. వీటికి నీటి లభ్యత చేకూరితే 6వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది.

– **లగుడు తిరుపతి, అధ్యక్షుడు, చిలకలగెడ్డ నీటి సంఘం, ధర్మవరం**

### రూ.50 లక్షలతో అభివృద్ధి



చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టం అభివృద్ధికి ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇటీవల రూ.50 లక్షలు మంజూరు చేయించారు. త్వరలోనే ఆ నిధులతో కాలువలు, ఆనకట్ట సిస్టంకు మరమ్మతులు జరిపించి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం.

– **కాంద్రేగుల హనుమంతరావు,ఏఈ, నీటిపారుదల శాఖ, ఎస్.కోట**

# 'అ'క్షరాలా అద్భుతం



తెర్లాం మండలం పెరుమాళి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన తెలుగు వంటల ప్రదర్శన

*పిండివంటలు ఘుమఘుమలాడాయి. పంచెకట్టు వస్త్రధారణలు కనువిందు చేశాయి. పంట పరికరాలు ఆకట్టుకున్నాయి. 'అ'క్షరాలా.. విద్యార్థుల విన్యాసానికి అభినందనలు కురిశాయి. తెలుగు దినోత్సవాన్ని తెర్లాం, పెరుమాళి గ్రామాల్లోని ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు విలక్షణంగా.. వినూత్నంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను తెర్లాం ఉన్నత పాఠశాల హెచ్ఎం కోట శ్రీధరరావు, పెరుమాళి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్.వైకుంఠరావు, మండల విద్యాశాఖాధికారి జె.త్రినాథరావు అభినందించారు.*

*- తెర్లాం రూరల్*



వ్యవసాయ పరికరాలను ప్రదర్శిస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు →



పెరుమాళి ఆదర్శ పాఠశాలలో తెలుగు పుస్తకాలు, గ్రంథాల ప్రదర్శన



తెర్లాం ఉన్నత పాఠశాలలో 'అ' ఆకారంలో విద్యార్థుల విన్యాసం



← తెలుగు సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు

## ఉచిత ఆపరేషన్లు చేస్తాం

- సాయి ఆస్పత్రి ఎండీ అక్కెన శ్రీరామ్మూర్తి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

విజయనగరం ఫోర్ట్ : సాయిబాబా 92వ జన్మదినాన్ని పురస్కరించుకుని 92 ఆపరేషన్లను ఉచితంగా నిర్వహించి పేదలకు సేవ చేస్తామని స్థానిక సాయి ఆస్పత్రి ఎండీ అక్కెన శ్రీరామ్మూర్తి తెలిపారు. మంగళవారం స్థానిక సాయి ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏ ప్రాంతం వారైనా ఈ ఆపరేషన్లకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. మెంటాడ మండలం లోతుగెడ్డ గ్రామానికి చెందిన కుమారి అనే కిడ్నీ రోగికి రూ. 54 వేల విలువైన శస్త్రచికిత్సను కొద్ది రోజుల క్రితం సాయి ట్రస్టు ద్వారా ఉచితంగా చేసినట్లు వివరించారు. స్త్రీల సమస్యలు, ఎముకలు, కీళ్లు, నరాలు, కిడ్నీ వ్యాధులకు సంబంధించిన శస్త్ర చికిత్సలు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తిరుమరెడ్డి అప్పారావు, కడగల ఆనంద్, శిరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాముడి సేవలో సీఐడీ ఎస్పీ



నాగేశ్వరరావును పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ రామస్వామివారి దేవస్థానాన్ని విశాఖపట్నం రీజనల్ ఆఫీస్ సీఐడీ ఎస్పీ ఎం.నాగేశ్వరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాముడి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా అర్చకులు సాయిరామాచార్యులు, నర్సింహాచార్యులు ఆయన్ని పూర్ణకుంభంతో ఆహ్వానించి రాముడి వారి సన్నిధిలో గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన బోడికొండ విశిష్ట చరిత్రను తెలుసుకున్నారు. తర్వాత పక్కనే ఉన్న ఉమాసదాశివ ఆలయాన్ని దర్శించారు. కార్యక్రమంలో పలువురు అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## రమణకుమారికి 'కళాసారథి' అవార్డు




కళాసారథి అవార్డు అందుకుంటున్న రమణకుమారి

విజయనగరం టౌన్ : ప్రముఖ కూచిపూడి నాట్యకళాకారిణి వి.రమణకుమారికి 'కళాసారథి' అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక శాఖ, మువ్వగోపాల కల్చరల్ అకాడమీ సంయుక్తంగా ఇటీవల విజయవాడలో నిర్వహించిన అన్నమయ్య పద నృత్యయజ్ఞం కార్యక్రమంలో తనకు అవార్డు ప్రదానం చేసినట్లు భగవతీ నృత్యకళామందిర్ నిర్వాహకురాలు రమణకుమారి మంగళవారం తెలిపారు. ఈ మేరకు కళామందిర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూచిపూడి నృత్య కులపతి వేదాంతం రామలింగశాస్త్రి, ప్రముఖ నాట్య గురువు వేదాంతం రాధేశ్యామ్‌లతో పాటు తనను ఈ వేదికపై సత్కరించి అవార్డు బహూకరించినట్లు ఆమె పేర్కొన్నారు.

# ఏదా వైభవం..?

- జీవం కోల్పోయిన అన్న సంజీవిని కేంద్రాలు
- మందులు లభించక వెలవెలబోతున్న వైనం
- ఆరు నెలలుగా మందులు సరఫరా చేయని ప్రభుత్వం
- నిధులు లేకే మందులు కొనుగోలు చేయలేకపోతున్న మండల సమాఖ్యలు




ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అన్న సంజీవిని కేంద్రం

పార్వతీపురం టౌన్ : మన దేశం అభివృద్ధి చెందుతూ ఉన్న దేశం. మన ప్రజలు సామాన్య ప్రజలు. అలాంటి ప్రజలకు అరకొరగానే అన్నీ సేవలు అందుతున్నాయి. ఆ సమస్యను నిర్మూలించేందుకు పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో రోగాన్ని నయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అన్న సంజీవిని కేంద్రాలను ఏర్పాటు చేసింది. అలాంటి కేంద్రాలు ప్రస్తుతం జనాలు వెళ్లక వెలవెలబోతున్నాయి.

**నీరుగారుతున్న లక్ష్యం..**

పేదవాడు అనారోగ్యంగా ఉండకూడదని, మందులు కొనలేక దీర్ఘకాలికంగా రోగాలతో బాధపడకూడదన్న లక్ష్యంతో అన్న సంజీవిని కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 300 రకాల మందులను వీటిల్లో అమ్మకానికి పెట్టింది. వీటిని ప్రభుత్వ ఆస్పత్రులు ఉండే దగ్గరగానే పెట్టింది.

తొలినాళ్లలో బాగానే నడిచేవి. బీపీ, సుగర్, విటమిన్ మాత్రలు, ప్రొటీన్ పౌడర్లు చాలా చౌకగా లభిస్తుండేవి. దీంతో పేదలు చాలా మంది ఇక్కడ మందులు కొనుగోలు చేసేందుకు పరుగులు పెట్టేవారు.

**కానరాని మందులు..**

ప్రారంభంలో ఉన్న పరిస్థితులు ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. ఏ అన్న సంజీవిని సెంటర్‌లో చూసినా మందులు లభించడం లేదన్న ముద్ర పడిపోయింది. రోగులకు అవసరమైన మందులు దొరక్కపోవడంతో వారెవరూ అటువైపు రావడం లేదు. ఒకప్పుడు రోజుకు రూ.3 వేల నుంచి రూ.5వేల వరకు ఈ కేంద్రాల్లో మందులు విక్రయించేవారు.

కానీ నేడు రోజుకు రూ. 500 కూడా అమ్మడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. దీనికి కారణం రోగులకు అవసరమైన మందులు లభించకపోవడమేనని బయట నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కేంద్రాల్లో ప్రస్తుతం 100 రకాల మందులు కూడా లభించడం లేదని పేర్కొంటున్నారు.

### ఇండెంట్ పెట్టాం..



గతంలో కంటే ఇప్పుడు మందులు తక్కువ ఉన్న మాట వాస్తవం. మందులు కోసం ఇండెంట్ పెట్టాం. మందులు త్వరలోనే వస్తాయని పైఅధికారులు చెబుతున్నారు. రోగులు ఎక్కువగా జ్వరం, బీపీ, సుగర్ మందులను అడుగుతున్నారు. వాటి సరఫరాలో జాప్యం జరుగుతుంది. దీంతో రోగులను సంతృప్తి పరచడం కుదరడం లేదు. – ఎ.మాధురి, ఫార్మసిస్టు, అన్న సంజీవిని కేంద్రం, పార్వతీపురం.

### బీపీ, సుగర్ మాత్రలు లేవంటున్నారు..



అన్న సంజీవిని కేంద్రంలో పేదవారికి ఉపయోగపడే చాలా రకాల మందులు దొరికేవి. ఒకప్పుడు బీపీ, సుగర్ మాత్రలు తక్కువ ధరకే లభించేవి. ఇప్పుడు అవి దొరకడం లేదు. బయట కొనాలంటే రెండింతలు ఎక్కువ ధర ఇవ్వాలి. ప్రభుత్వం మందులు సరఫరా చేసి మాలాంటి వాళ్లకు మేలు చేయాలి. – సంగమేశ్వరరావు, పార్వతీపురం

### నిధుల లేమే కారణం..

నిధుల లేమి కారణంగానే మందులు కొనుగోలు చేయలేకపోతున్నాం. గతంలో జిల్లా సమాఖ్య ఈ అన్న సంజీవిని కేంద్రాలను నిర్వహించేది. వారు మండల సమాఖ్యకు రూ.3.50 లక్షల అప్పుతో అప్పగించారు. ఈ అప్పును తీర్చుకుంటూ మందులు కొనుగోలు చేస్తూ నిర్వహించడం కష్టంగా ఉంది. రూ.1.50 లక్షల నిధులు కేటాయిస్తే అన్ని రకాల మందులను కొనుగోలు చేసి రోగులకు అందుబాటులో మందులు ఉంచగలుగుతామని పీడీకు లేఖ వ్రాశాం. – శ్రీనివాసరావు, ఏపీఎం, వెలుగు, పార్వతీపురం.

# తహసీల్దార్లకు డీసీలుగా పదోన్నతి

విజయనగరం గంటస్తంభం:

జిల్లాలో పని చేస్తున్న నలుగురు తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లు (డీసీ)గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం పదోన్నతులు పొందిన వారిలో భోగాపురం, మెంటాడ, సీతానగరం, బొబ్బిలి తహసీల్దార్లు లక్ష్మారెడ్డి, జి.జయదేవి, ఎం.అప్పారావు, కె.సూర్యనారాయణ ఉన్నారు. వీరంతా డిప్యూటీ తహసీల్దార్లుగా ఉద్యోగంలో చేరి చాలా కాలం తర్వాత తహసీల్దార్లుగా ప్రమోషన్లు పొంది, ప్రస్తుతం మళ్లీ పదోన్నతులు పొందారు.

**పెరగనున్న తహసీల్దార్ల ఖాళీలు...**

తాజాగా పలువురు తహసీల్దార్లకు పదోన్నతులు రావడంతో జిల్లాలో తహసీల్దార్ల ఖాళీల సంఖ్య మరింత పెరగనుంది. ఇంతకుముందే జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కొమరాడ, గరివిడి తహసీల్దారు పోస్టులతో పాటు కలెక్టరేట్‌లో భూసంస్కరణల ఏఓ, హెచ్ సెక్షన్ పర్యవేక్షకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను డిప్యూటీ తహసీల్దార్లను పదోన్నతుల ద్వారా భర్తీ చేసే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన శాఖాపరమైన పదోన్నతుల కమిటీ (డీపీసీ) ఆమోదం లేకపోవడంతో పదోన్నతులు ఇవ్వలేకపోయారు. అడ్‌హక్ పదోన్నతులు ఇచ్చేందుకు కలెక్టర్ వివేక్‌యాదవ్ లేఖ రాసినా సీసీఎల్‌ఏ అనుమతివ్వలేదు. దీంతో కొన్ని రోజులుగా ఆరు పోస్టులు ఇన్‌ఛార్జిలతో నడుస్తున్నాయి. బుధవారం డీపీసీ జరుగుతుందని సమాచారం. అందులో ప్రస్తుతం ఉన్న ఖాళీలతోపాటు, డీసీ పదోన్నతులతో ఖాళీ అయిన నాలుగు పోస్టులకు తహసీల్దార్లను నియమిస్తారో లేదో చూడాలి.

# రైల్వే ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విజయనగరం టౌన్ :

రైల్వే ఎస్పీ కెవి.మోహనరావు (విజయవాడ) మంగళవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో ఉన్న జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారికి సూచనలు చేశారు. ప్రయాణికుల్ని ఇబ్బందులు పెట్టరాదని, అవసరమైన సమాచారం మాత్రమే అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ప్రజలతో మమేకమై వారి వద్ద నుంచి మరింత సమాచారం వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు సిబ్బంది ప్రత్యేక గౌరవ వందనంతో ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో విశాఖ రైల్వే డీఎస్పీ జీబీఆర్.మధుసూదనరావు, రైల్వే సీఐ దాశరథి, ఎస్ఐ చెల్లూరు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీలు చేస్తున్న ఎస్పీ మోహనరావు

## నేడు టెలికాం సదస్సు

విజయనగరం టౌన్ : విజయనగరం పట్టణంలోని మయూరా హోటల్‌లో బుధవారం 3 గంటలకు టెలికాం వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ట్రాయ్ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ అధికారి వి.సుధాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని టెలిఫోన్, మొబైల్ సేవల వినియోగదారుల కోసం భారత్ టెలికాం రెగ్యులేటరీ అథారిటీ (ట్రాయ్) ఈ సదస్సు నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్‌తో పాటు ఎయిర్‌సెల్, ఎయిర్‌టెల్, డొకోమో, ఐడియా, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ జియో, టెలినార్, వొడాఫోన్ తదితర ప్రైవేటు టెలికం సేవలు అందించే సంస్థల ప్రతినిధులు సదస్సులో పాల్గొంటారన్నారు. వినియోగదారులకు ఇదో మంచి అవకాశమని, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు దీన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9441280059, 9440065874 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఎక్సైజ్ డీసీగా బాబ్జీరావు

విజయనగరం రూరల్: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్‌గా ఎస్‌వి ఎన్.బాబ్జీరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ కమిషనర్ లక్ష్మీనర్సింహం మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా ఎక్సైజ్ డీసీగా పని చేస్తున్న టి.నాగలక్ష్మి కొద్ది రోజులుగా వ్యక్తిగత సెలవులో ఉండి ఈ నెల 26న విధుల్లో చేరారు. రెండు రోజుల అనంతరం విశాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న బాబ్జీరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# నగరం ఇలా..
# ఉత్సవం ఎలా..?

- సెప్టెంబర్ 30 నుంచి విజయనగరం ఉత్సవాలు...
- అక్టోబర్ 2 పైడితల్లి జాతర
- పూర్తికాని రోడ్డు విస్తరణ పనులు
- అస్తవ్యస్తంగా రోడ్లు, కాలువలు
- సమయం దగ్గర పడడంతో హడావుడి పనులకు యత్నాలు
- ఆందోళనలో జనం

**అమ్మవారి సిరిమానోత్సవం సమీపిస్తోంది. లక్షలాది భక్తకోటి దర్శించుకోనుంది. లక్షల సంఖ్యలో హాజరయ్యే భక్తజనంతో విజయనగరం కిటకిటలాడనుంది. ఈ తాకిడిని తట్టుకునేందుకు ప్రారంభించిన రోడ్ల విస్తరణ పనులు మాత్రం ఆరు నెలలైనా పూర్తికాలేదు. ఎక్కడికక్కడ తీసిన గోతులు, ఇసుక, రాళ్ల కుప్పలతో పట్టణ ప్రజలు నరకయాతన పడుతున్నారు.**



గురజాడ అప్పారావు రోడ్డు పనులు ఇలా...

**విజయనగరం మున్సిపాలిటీ:**

ఓ వైపు సెప్టెంబర్ 30న విజయనగరం కీర్తి ప్రతిష్టలను ప్రతిబింబించే విజయనగరం ఉత్సవాలు.. మరోవైపు అక్టోబర్ 2న విజయ నగరం ప్రజల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి జాతర జరగనుంది. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు, సందర్శకులతో సుమారు 5 రోజుల పాటు విజయనగరం పట్టణ పరిసరాలు కిటకిటలాడనుండగా.. పట్టణ పరిస్థితులు చూస్తుంటే అందుకు భిన్నంగా ఉండటంతో ఈ ఏడాది ఇబ్బందులు తొంగి చూస్తున్నాయి. దీనికి పట్టణ పాలకులు, పనులు పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్య వైఖరే కారణంగా తెలుస్తోంది. ఇప్పుడు హడావుడి చేసి పనులు ముగించేందుకు హైరానా పడుతుండగా.. చేసే పనుల్లో నాణ్యత ప్రశ్నార్థకంగా మారనుందన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి.

**అస్తవ్యస్తంగా పట్టణ పరిసరాలు..**

టీడీపీ పాలకవర్గం అధికారక పగ్గాలు చేపట్టిన ఏడాది కాలం తరువాత కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి అశోక్‌గజపతిరాజు ఆదేశాల మేరకు పట్టణాభివృద్ధి పేరిట రహదారుల విస్తరణ చేపట్టాలని నిర్ణయించింది. నెలలు గడుస్తున్నా ఈ పనుల్లో ప్రగతి సాధించలేకపోతున్నారు. పట్టణ పరిసరాలు, రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. కష్టాలు తప్పేలా లేవంటూ నిట్టూర్చుతున్నారు.

**సా..గుతున్న పనులు..**

అమ్మవారి జాతర మహోత్సవం నిర్వహించే కోట జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికీ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. అంబటిసత్రం జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్ల ట్యాంక్‌కు వెళ్లే మార్గంలో భవనాలు తొలగించి వదిలేయడం మినహా పనులు ప్రారంభం కాలేదు. సింహాచలం మేడ నుంచి ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్‌కు వెళ్లే మార్గంలో కాలువల నిర్మాణం మాత్రమే పూర్తయింది. సిరిమానోత్సవాన్ని చూసేందుకు భక్తులు వచ్చే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. కాలువలు లేకపోవటంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. పండగ రోజుల్లో ఇదే పరిస్థితి ఉంటే వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ మార్గాల్లో సెంటర్‌లైటింగ్ పేరిట ఉన్న వీధి దీపాలను తొలగించడంతో చీకటిపడితే అంధకారం అలుముకుంటోంది. ప్రస్తుతం చేస్తున్న హడావుడి చర్యలతో సెంటర్ లైటింగ్ పనులు పూర్తి స్థాయిలో చేయటం ఎంత వరకు సాధ్యమన్న వాదనలు వినిపిస్తున్నాయి.



గురాచారి వారి వీధికి వెళ్లాలంటే గోతిలో దిగక తప్పదు

**రహదారుల పరిస్థితి ఇలా..**

విజయనగరం మున్సిపాలిటీలోని 9 ప్రధాన రహదారులను విస్తరించాలని కేంద్రమంత్రి అశోక్ ఆదేశాల మేరకు అధికారులు నిర్ణయించారు. కౌన్సిల్‌లో తీర్మానం చేశారు. పనులు తక్షణమే ప్రారంభించి 2016 సంవత్సరాంతానికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే ఇప్పటి వరకు ఒక్క రోడ్డుపని పూర్తికాలేదు. స్వయానా కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన గంటస్తంభం–పాతబస్టాండ్ రహదారి విస్తరణ పనులు ఇప్పటికీ సాగుతూనే ఉన్నాయి.

**పనుల తీరును చూస్తే...**

–గంటస్థం నుంచి పాతబస్టాండ్ వరకు ఉడా ఆధ్వర్యంలో 66 అడుగుల మేర చేపట్టదలచిన విస్తరణ పనులు పూర్తి కాలేదు. పాత బస్టాండ్ జంక్షన్ వద్ద అధికారపార్టీకి చెందిన నాయకుని పెట్రోల్ బంకు తొలగించకపోవడంతో పనులు ముందుకు సాగలేదు.

– దాసన్నపేట రైతు బజారు నుంచి–కొత్తపేట నీళ్ల ట్యాంకు వరకు చేపట్టే పనులు జోరందుకోవాల్సి ఉంది.

– అంబటిసత్రం జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్ల ట్యాంకు వరకు ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో 66 అడుగుల విస్తరణ పనులను రూ.4 కోట్లతో చేపట్టినా ఇప్పటికీ భవనాల తొలగింపు దశలోనే పనులు జరుగుతున్నాయి. ఈ మార్గంలో నష్టపోయే భవన నిర్మాణ యజమానుల నుంచి సమ్మతి పత్రాలు పొందాల్సి ఉంది.

– కోట జంక్షన్ నుంచి రింగ్‌రోడ్ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 66 అడుగుల మేర చేపట్టిన విస్తరణ పనుల్లో ఇప్పుడు కాలువలు నిర్మిస్తున్నారు. రహదారి నిర్మాణం, సెంటర్ లైటింగ్ పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

– మయూరి జంక్షన్ నుంచి బాలాజీ జంక్షన్ వరకు ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల మేర చేపట్టదలచిన విస్తరణ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. వైఎస్సార్ జంక్షన్ వరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 66 అడుగుల మేర చేపట్టదలచిన పనులకు మార్కింగ్ చేయాల్సి ఉంది.

– వైఎస్సార్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ దరి గణేష్‌కోవెల వరకు ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో 66 అడుగుల మేర చేపట్టదలచిన పనుల్లో ఇప్పటికీ కదలిక లేదు.

**అమ్మవారి పండగకు మూడు రోడ్లు పూర్తి చేస్తాం**

సిరిమాను తిరిగే మార్గంలో ఇబ్బందులు లేకుండా చేస్తాం. మిగిలిన మార్గాల్లో ప్యాచ్ వర్కులు చేస్తాం. వీధి దీపాలు ఏర్పాటుపై ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పనులు తొందరగా చేపడుతున్నా క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షణ ఉంటుంది.

–కె.కనకమహాలక్ష్మి, ఇన్‌చార్జి కమిషనర్, విజయనగరం మున్సిపాలిటీ

## రాష్ట్రపతిని కలిసిన కేంద్రమంత్రి అశోక్

**విజయనగరం కంటోన్మెంట్:** భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి అశోక్ గజపతిరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ కార్యక్రమాలపై రాష్ట్రపతికి కేంద్రమంత్రి వివరించినట్టు మంత్రి కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

## గురజాడను మరచిన అశోక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భీశెట్టి

**విజయనగరం పూల్‌బాగ్:** మహాకవి గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకం ప్రదర్శితమై 125 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో జాతీయ ఉత్సవం నిర్వహిస్తే కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు హాజరుకాకపోవడం విచారకరమని లోక్‌సత్తాపార్టీరాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మంగళవారం మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక గురజాడ గృహాన్ని పురావస్తుశాఖ ఆధీనంలోకి తీసుకుని పైసా ఖర్చు చేయకుండా పక్కకు నెట్టిందన్నారు. ప్రతి ఏడాది గురజాడ వర్ధంతి, జయంతులప్పుడు అట్టహాసం చేసి మరచిపోతున్నారన్నారు. ప్రపంచదేశాల్లో తెలుగువారికి గుర్తింపు తెచ్చిన గురజాడ పేరుపై ఆడిటోరియం నిర్మించేందుకు, గురజాడ ఇల్లు ఆధునీకరణకు అశోక్ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టి.రాజారావు, పి.చంద్రరావు, సిమ్మశ్రీను, భాస్కర్, ఎ.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి

- ఎమ్మెల్యే రాజన్నదొర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజన్నదొర

**సాలూరు:** నంద్యాల ఉప ఎన్నిక తీరు తెన్నులను దేశ నాయకత్వం గమనించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సాలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడిక రాజన్నదొర విజ్ఞప్తి చేశారు. పార్టీ సాలూరు పట్టణ, మండల నాయకులతో కలసి విలేకరులతో మంగళవారం మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ నేతలు ఓట్లు, ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తారన్న అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్రపతి, ప్రధానితోపాటు సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు సైతం రాష్ట్రంలోని తీరుతెన్నులను గమనించాలని కోరారు. లేదంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి మనుగడ కరువయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నంద్యాలలో 8వేల కుట్టుమిషన్లు, వెయ్యి ట్రాక్టర్లు పంచిపెట్టిందన్నారు. మరో రూ.150 కోట్లు విచ్చలవిడిగా ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆయన వెంట పార్టీ యువజన విభాగం నాయకుడు మద్దిల గోవింద, పాచిపెంట మండల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ పింఛన్ల మాయాజాలం

- శ్రీకాకుళం జిల్లాలో నివసించేవారి పేరున విజయనగరం జిల్లాలో వృద్ధాప్య పింఛన్లు మంజూరు
- ఎంపీపీ తల్లి, తండ్రి ఫొటోల వద్ద తన ఫొటో పెట్టేసి పింఛన్ స్వాహా
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఎమ్మెల్యే పరిశీలనతో బహిర్గతం

**కురుపాం:**

మండలానికి చెందిన మాజీ ఎంపీపీ తనకున్న పలుకుబడి, 'అధికార' బలంతో రెండేళ్లుగా పింఛన్లు స్వాహా చేస్తున్న వైనం కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పరిశీలనలో బట్టబయలైంది. మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు గుంట ముక్కల రమణమూర్తి తల్లిదండ్రులు చినబాబు(70), గుంట్రేడు పద్మావతి (66)లు రెండేళ్లుగా శ్రీకాకుళం జిల్లాలో నివసిస్తున్నారు. పింఛన్ తీసుకునేందుకు కూడా రావడం లేదు. వారి ఫొటోలను మార్చేసి ఎంపీపీ తన ఫొటోలను పెట్టేశారు. తల్లిదండ్రుల పేరుతో వచ్చిన రూ.2 వేలు పింఛన్‌ను నెలనెలా తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కురుపాం ఎంపీడీవో కార్యాలయంలోని పింఛన్ల జాబితాను మంగళవారం పరిశీలించగా విషయం వెలుగులోకి వచ్చింది. నకిలీ రేషన్ (నంబర్: 020302100116), ఆధార్‌కార్డులను పెట్టి పింఛన్ పొందుతున్నట్టు బట్టబయలైంది. ఈ విషయం పంచాయతీ, మండలాధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరించడం గమనార్హం. ప్రజాధనంతో అమలయ్యే పింఛన్ల పథకాన్ని టీడీపీ నేతలు కైవసం చేసుకునే తీరును చూసి మండల వాసులు విస్తుపోతున్నారు.



పింఛన్ల జాబితాలో లోటుపాట్లను గుర్తిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

## ‘భాషోద్యమంలో గిడుగు పాత్ర కీలకమైనది’



విజయనగరం టౌన్: గ్రాంధిక భాష నుంచి వ్యవహార భాషలోకి మళ్లించిన భాషోద్యమంలో గిడుగు రామ్మూర్తిపంతులు పాత్ర కీలకమైనదని ప్రముఖ కవి, రచయిత పాయల మురళీకృష్ణ అన్నారు. గురజాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం, గిడుగు జయంతిని నిర్వహించారు. అలాగే భాషపై చర్చ, కవిగాయక సమ్మేళనం నిర్వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ తెలుగువాడిగా పుట్టడం అదృష్టమన్నారు. మన భాషకు చాలా చరిత్ర ఉందన్నారు. నన్నయ్య దగ్గర నుంచి పింగళి సూరన, అనేక మంది ప్రాచీన, ఆధునిక కవులు మన తెలుగును సుసంపన్నం చేశారన్నారు. మాతృభాషలోనే భావవ్యక్తీకరణ ఉంటుందని తెలిపారు. కథా రచయిత మాన్యం రమేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషలో సరళమైన, తియ్యనైన పదాలతో ఆకట్టుకునే శక్తి ఉందని తెలిపారు. కవులు దాసరి తిరుపతినాయుడు, ఇనుగంటి జానకి, మానాపురం చంద్రశేఖర్, చల్లపల్లి శ్యామల, మొయిద శ్రీనివాసరావు, తేజస్విని, గంధ్రేటి శ్రీను, వరలక్ష్మి, కాకర్ల గాంధీ, చీకటి చంద్రికారాణి, చీకటి దివాకర్, బి.హైమావతి, పి.కమలకుమారి, జిల్లా గ్రంధాలయ కార్యదర్శి మూర్తి, అధిక సంఖ్యలో కవులు, రచయితలు పాల్గొన్నారు.

## పీఏవై ఇళ్ల జాబితాను ప్రకటించాలి

విజయనగరం అర్బన్: ప్రధాని ఆవాస్ యోజన (పీఏవై) పథకం ద్వారా ఎంపికైన ఇళ్ల జాబితాను వార్డులో ప్రకటించాలని బీజేపీ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం విజయనగరం మున్సిపాల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న పలు పథకాలకు సంబంధించిన పనులు, లబ్ధిదారుల వివరాలు పారదర్శంగా ఉంచాలని కోరారు. చైర్మన్‌ని కలిసిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్, పట్టణ అధ్యక్షుడు సత్తి అచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు మునిరామకృష్ణ, ఎన్ని కృష్ణ, కర్రిగోపాలరెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు కార్తీక్, కార్యదర్శి కూర్మారావు, సీనియర్ నాయకులు పానంగిపల్లి అశోక్, కుసుమంచి సుబ్బారావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గండికోట శాంతి, పాకా ప్రమీల, సుభద్రాదేవి, సంతోష్, శ్రీనివాసరావు ఉన్నారు.

## వృత్తి విద్యా నైపుణ్యం శిక్షణా తరగతులు ప్రారంభం

విజయనగరం అర్బన్: పట్టణంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో వృత్తి విద్యా నైపుణ్యంలో శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ఈ తరగతులు రెండురోజులు పాటు నిర్వహిస్తారు. తొలిరోజు డిగ్రీస్థాయిలో విద్యతోపాటు ఉపాధి కోర్సుల నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థ మేనేజర్ విద్యాసంస్థ మేనేజర్ చాముండేశ్వరరావు, ట్రైనీస్ శ్రీదివ్య ఉపాధ్యాయ, శ్రీశాంతి, షణ్ముఖరావుల వృత్తి విద్యానైపుణ్యాలను పవర్‌పాయింట్ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో చైర్మన్ ఏఎన్‌ఎంరాజు, కరస్పాండెంట్ ఏ.కిరణ్‌కుమార్‌రాజు, కళాశాల ప్రిన్సిపాల్ పీ.బీ.బీ.ఎల్.ఎన్‌రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే ఎస్‌కే డిగ్రీ కళాశాలలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై శిక్షణా తరగతులను ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ రంగ ఉద్యోగాలపై అవగాహనతోపాటు ఇంటర్వ్యూల తీరుతెన్నులు వివరించారు. ప్రిన్సిపాల్ ఎస్.అప్పలనాయుడు, కో–ఆర్డినేటర్ మనోజ్, ఎన్ఎస్ఎస్ పీఓ జి.అప్పారావు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉండాలి

విజయగనరం మున్సిపాలిటీ: మున్సిపాలిటీలో అధికారులు అందుబాటులో ఉండాలని చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మరో నెల రోజుల వ్యవధిలో విజయనగరం ఉత్సవాలతో పాటు పైడితల్లమ్మవారి జాతర జరగనున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన రోడ్ల మరమ్మతులు, పాడైన కాలువలను బాగు చేయించాలని ఆదేశించారు. నెలరోజులు అధికారులు ఫోన్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ అందుబాటులో ఉండాలన్నారు. కుళాయి కనెక్షన్‌లు మంజూరు, వెలగని వీధి దీపాలు, మంచి నీటి బోరుబావి ఏర్పాటు చేయాలంటూ పలు సమస్యలపై వినతులు అందాయి. ఇన్‌చార్జి కమిషనర్ కె కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

# రెండో రోజు ఆట వర్షార్పణం

- విశాఖ ఏసీఏ–వీడీసీఏ మైదానంలో నాలుగు ఓవర్లు జరిగిన మ్యాచ్
- విజయనగరంలోని మూడు వేదికల్లో ప్రారంభం కాని మ్యాచ్‌లు

**విజయనగరం మున్సిపాలిటీ:**

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ విజ్జీ ఆహ్వానపు క్రికెట్ టోర్నీకి వర్షం ఆటంకం కల్పించింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మైదానాల్లో నీరు చేరింది. విజయనగరంలోని మూడు వేదికల్లో నిర్వహించాల్సిన మ్యాచ్‌లను రద్దు చేశారు. విశాఖలోని ఏసీఏ–డీడీసీఏ మైదానంలో హిచల్‌ప్రదేశ్–గుజరాత్ జట్ల మధ్య మధ్యాహ్నం మ్యాచ్‌ను ప్రారంభించగా.. టాస్ గెలిచిన గుజరాత్ జట్టు ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కేవలం నాలుగు ఓవర్లు వ్యవధిలోనే వర్షం కురవడంతో మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇదిలా ఉండగా ఉదయం నుంచి మైదానంలో వర్షపు నీటిని యంత్రాలతో బయటకు తోడించే ప్రయత్నాలు చేశారు. వర్షం కురువకుండా వెలుతురు అనుకూలిస్తే బుధవారం మ్యాచ్‌లను ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు.



దెంకాడలోని డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో వర్షపు నీటిని యంత్రాలతో తోడుతున్న దృశ్యం

# యువత రాణించాలి

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి
- ఘనంగా రోటరీ క్లబ్ యువజనోత్సవాలు ప్రారంభోత్సవం



రోటరీక్లబ్ యువజనోత్సవాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

విజయనగరం మున్సిపాలిటీ: యువత పడిలేచిన కెరటంలా తాము ఎంచుకున్న రంగంలో రాణించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి పిలుపునిచ్చారు. విజయనగరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యువతలో దాగిఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు నెలరోజుల పాటు నిర్వహించే యువజనోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి మంగళవారం ప్రారంభించారు. స్థానిక రోటరీ సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తిచేసిన యువతలో సైతం నైరాశ్యం కనిపించడం విచారకరమన్నారు. అవకాశాలను సృష్టించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు తాగు నీటి కల్పనపై దృష్టి సారించిన క్లబ్ సభ్యులను అభినందించారు. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ డీవీ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రతినిధులు కొండపల్లి శ్రీనివాస్, అనిల్, డాక్టర్ పద్మకుమారి, పీవీ సుబ్బారావు, రాధికారాణి, సూర్యకుమారి, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రయాణికులను ప్రమాదాలకు గురిచేయొద్దు’



ఆటోడ్రైవర్‌ను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ రాజు

విజయనగరం టౌన్: వాహనదారులు మద్యం సేవించి ప్రయాణికులను ప్రమాదాలకు గురిచేయొద్దని ట్రాఫిక్ ఎస్‌ఐ రాజు అన్నారు. వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని కేసులు నమోదుచేస్తున్నా కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. మద్యం సేవించి ప్రయాణికులను ఆటో ఎక్కించుకుని వాహనం నడుపుతున్న వాహనాల డ్రైవర్లపై మంగళవారం కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, కోట జంక్షన్, రింగురోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడటం తప్పు అని తెలిపారు. ఆటో, క్యాబ్‌లలో ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలకు గురిచేస్తారా? అని ప్రశ్నించారు. ఏ మాత్రం డ్రైవర్‌కి మత్తు ఎక్కువైనా ఆటోలో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదాల బారిన పడాల్సిందేనన్నారు. జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఆదేశాల మేరకు తనిఖీలు మరింత విస్తృతం చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా నాగార్జున జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

విజయనగరం టౌన్: సినీ నటుడు అక్కినేని నాగార్జున 59వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అక్కినేని ఫ్యామిలీ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పేర్లవారి వీధిలోని పేర్లసత్తయ్య శెట్టి చెవిటి, మూగ పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన క్రీడా, విద్యా సామాగ్రిని అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధి దుర్గాప్రసాద్, కట్టమూరి సుబ్రహ్మణ్యం, ఎస్ అచ్చిరెడ్డి, డి.వెంకట్, నగేష్, వాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా గ్రాండ్‌పేరెంట్స్ డే

విజయనగరం మున్సిపాలిటీ: పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ తాతయ్యలు, నాయనమ్మలు, అమ్మమ్మలను వెంట తీసుకువచ్చి వారితో ఉన్న అనుభవాలను పంచుకున్నారు. అదేవిధంగా పలువురు వయోవృద్ధులు తమ మనుమలతో గత అనుభవాలను మిగతా పిల్లలతో పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు పాటలు, నాటికలు, నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపాల్ శాంతిమహంతి పాల్గొన్నారు.

## ఒకే వేదికపై మూడు కార్యక్రమాలు!

విజయనగరం మున్సిపాలిటీ: పట్టణంలో గల మున్సిపల్ కస్పా ఉన్నత పాఠశాల ఆవరణలో అక్కడి ఉపాధ్యాయ సిబ్బంది మంగళవారం ఒకే వేదికపై మూడు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడాదినోత్సవం, మాతృభాషా దినోత్సవాల్లో భాగంగా గొర్తి ఈశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు పురస్కారాలు ప్రదానం చేశారు. రూ.10వేల చెక్కును క్రీడాకారుడు కె ఆదిబాబుకు అందజేశారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్నంనాయుడను మున్సిపల్ చైర్మన్ సత్కరించారు. చివరిగా మాతృభాషా దినోత్సవాన్ని పురష్కరించుకుని డాక్టర్ పీవీఎల్ సుబ్బారావును సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఫోర్ట్ సిటీ స్కూల్ విద్యార్థులు

విజయనగరం అర్బన్: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలకు పట్టణానికి చెందిన ఫోర్ట్ సిటీ స్కూల్ విద్యార్థులు పలువురు ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ రవి.కె.మండా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో విడుదల చేశారు. ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో రిషిత, చైతన్య, సాయి వర్మ, మనోజ్‌లు పాల్గొని బంగారు పతకాలు సాధించారని పేర్కొన్నారు. గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొనే జిల్లా జట్టు సభ్యులుగా ఎంపికయ్యారని తెలిపారు.

# తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ పాలిటీ**
**ప్రత్యేకం**

## మాదిరి ప్రశ్నలు

**1.** స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

**2.** భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**3.** జమ్మూ-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

**4.** భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

**5.** భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

**6.** భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

**7.** భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

**8.** రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

**9.** భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికల్స్‌లో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

**10.** దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

**11.** రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

**12.** మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనసభ సంస్థలు

**13.** రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

**14.** జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

**15.** కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

**16.** జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

**17.** కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

**18.** కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

**19.** కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

**20.** లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

**21.** కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

**22.** 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

**23.** కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

**24.** కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

**25.** రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

**26.** 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

**27.** "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

**28.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

**29.** కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

**30.** భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

**31.** భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

**32.** రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

**33.** కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

**34.** ఆర్టికల్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం - ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం - ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం - ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం - ఆర్టికల్ 15

**35.** భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

**36.** 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

**37.** ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

**38.** అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

**39.** "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

**40.** మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

**41.** కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

**42.** పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

**43.** పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

**44.** ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

**45.** తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బేలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

**46.** 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

**47.** 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

**48.** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

**49.** స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

**50.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 4 | 4) 1 | 5) 3 |
| 6) 2 | 7) 3 | 8) 4 | 9) 4 | 10) 1 |
| 11) 3 | 12) 2 | 13) 3 | 14) 4 | 15) 1 |
| 16) 4 | 17) 1 | 18) 2 | 19) 2 | 20) 3 |
| 21) 3 | 22) 3 | 23) 2 | 24) 3 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 2 | 29) 3 | 30) 1 |
| 31) 2 | 32) 3 | 33) 3 | 34) 2 | 35) 2 |
| 36) 3 | 37) 4 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 4 | 42) 2 | 43) 4 | 44) 2 | 45) 4 |
| 46) 2 | 47) 1 | 48) 2 | 49) 4 | 50) 3 |







N. Vijayender Reddy

## GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



# BANK
## POs, Clerks & Groups

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Kharagpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

### KEY

| | | | |
|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 3 | 4) 3 |
| 5) 4 | 6) 3 | 7) 2 | 8) 4 |
| 9) 3 | 10) 1 | 11) 2 | 12) 2 |
| 13) 3 | 14) 4 | 15) 3 | 16) 4 |
| 17) 1 | 18) 4 | 19) 3 | 20) 2 |
| 21) 1 | 22) 2 | 23) 3 | 24) 4 |
| 25) 2 | 26) 3 | 27) 2 | 28) 4 |
| 29) 3 | 30) 3 | 31) 4 | 32) 2 |
| 33) 3 | 34) 4 | 35) 3 | 36) 3 |
| 37) 2 | 38) 4 | 39) 1 | 40) 4 |

## నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి




## గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| car | h | o | m | e | a | b |
| lip | m | y | p | p | r | q |
| worm | r | o | i | a | s | y |
| yoyo | o | y | l | n | s | u |
| home | w | o | t | d | u | i |
| panda | c | a | r | a | e | f |

## దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



## నాన్నా చెప్పవా?

# పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

## మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





## కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.





## రంగులు వేయండి





## కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



### సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో

## టైలరింగ్, మెహందీలో శిక్షణ

- ఫీజు చెల్లింపునకు నేడే ఆఖరు

సాక్షి, మైత్రి మహిళ ఆధ్వర్యంలో టైలరింగ్, మెహందీలో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టైలరింగ్ విభాగంలో బాడీ మెజర్‌మెంట్స్ అండ్ కటింగ్, డ్రాఫ్టింగ్ థియరీ, మెథడ్ ఆఫ్ కటింగ్ అండ్ స్టిచ్చింగ్, నెక్ ఫినిషింగ్, ప్యాచ్ వర్క్, కాలర్‌నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్, కొటారి, బోట్‌నెక్ బ్లౌజ్ విభాగాల్లో శిక్షణ ఉంటుందన్నారు. వీటికి 900 రూపాయలు ఫీజుగా నిర్ధారించారు. ఆసక్తి గల అభ్యర్థులు సత్యకృష్ణ ఫ్యాషన్ డిజైనింగ్ హౌస్, ఎంఆర్‌ఓ ఆఫీస్ దరి, చిన్నవీధి, విజయనగరంలో సంప్రదించాలన్నారు. అలాగే మెహందీ, నెయిల్ ఆర్ట్ విభాగంలో కోన్ ప్రిపరేషన్, బేసిక్ స్ట్రోక్స్, అరబిక్, ఇండియన్, దుల్హన్, మొరబీన్స్ డిజైన్స్‌తో పాటు బేసిక్ నెయిల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటికి ఫీజు 600 రూపాయలు. ఆసక్తి గల అభ్యర్థులు యు న్యూలుక్ బ్యూటీ పార్లర్, అయ్యప్ప సదన్, కోరాడ వీధి, 16–3–36, ఎంపీ హౌస్ దరి, విజయనగరంలో సంప్రదించాలన్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 31–08–17 నుంచి 06–09–17 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 96662 83534 నంబర్‌కు సంప్రదించాలన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

# సంక్షేమాధికారులనే బాధ్యులు చేస్తాం

- వసతి గృహాల్లో జరిగే ఘటనలకు వారిని ప్రాసిక్యూట్ చేస్తాం
- జిల్లా జడ్జి ఆలపాటి గరిధర్



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్

**విజయనగరం కంటోన్మెంట్:** వసతి గృహాల్లో పేదవర్గాలకు చెందిన విద్యార్థులే చేరుతారని, అటువంటి వారిపై ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా సంక్షేమాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్ అన్నారు. కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో వసతి గృహ సంక్షేమాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో కలిసి 'బాలబాలికలతో సెన్సిటేషన్' అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కేజీబీవీలలో జరిగే ఘటనల్ని దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తే ఆయా సంరక్షణాధికారులే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. విధుల్లో అలక్ష్యం చేసేవారిని, అవినీతికి పాల్పడేవారిని వివిధ చట్టాల కింద ప్రాసిక్యూట్ చేస్తామన్నారు. బాలికల వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లోకి ఇతరులను అనుమతించ రాదన్నారు.



హాజరయిన సంక్షేమాధికారులు, జిల్లా అధికారులు

బాలికల కదలికలను నిత్యం గమనిస్తూ.. వారిని చదువు, క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విధులకు గైర్హాజరయ్యే వారు అధికంగా ఉంటున్నట్టు తనకు సమాచారం ఉందన్నారు. కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో న్యాయ, పోలీసు, పరిపాలనా వ్యవస్థలు నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తూ వసతి గృహాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నాయన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణాయుత, నైతిక విద్యను బోధించాలన్నారు. బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత మాట్లాడుతూ వసతి గృహాల్లో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శ్రీహరి, జేసీ–2 కె.నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.సునీల్ రాజ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేశవరావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జి.ఉషశ్రీ, బీసీ వెల్ఫేర్ అధికారి కుష్బూ కొఠారి, ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్, డీఎంహెచ్‌ఓ పద్మజ, వివిధ శాఖల అధికారులు, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## గాజుల అలంకరణలో పైడితల్లి



ప్రత్యేక అలంకరణలో పైడితల్లి అమ్మవారు

**విజయనగరం టౌన్:** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారు భక్తులకు గాజుల అలంకరణలో మంగళవారం దర్శనమిచ్చారు. వేకువ జామునుంచి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకుడు దూసి కృష్ణమూర్తి, బంటుపల్లి వెంకటరావు, మూలా పాపారావు, రమణలు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం సహస్ర కుంకుమార్చనలు చేశారు. గాజులు, పువ్వులతో చేసిన అలంకరణలో ఉన్న అమ్మవారిని మహిళలు దర్శించి, పసుపు, కుంకుమలను సమర్పించారు. మొక్కుబడులు చెల్లించారు. కార్యక్రమాలను ఆలయ సూపర్‌వైజర్ ఎం.అప్పలనాయుడు పర్యవేక్షించారు.

## క్రీడలతో ఆరోగ్యవంతమైన జీవితం



క్రీడారంగంలో ఉత్తమ సేవలందించిన వారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

**విజయనగరం మున్సిపాలిటీ:** క్రీడాకారులకు ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా స్థానిక భాష్యం స్కూల్‌లో మంగళవారం జాతీయ క్రీడల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. జేసీ–2 నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహిస్తున్నాయన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్తంగా సబ్ జూనియర్ స్థాయి 16 సంవత్సరాల్లోపు బాలబాలికలకు నిర్వహించిన వాలీబాల్, బాక్సింగ్, కబడ్డీ, హాకీ, తైక్వాండో పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వివిధ క్రీడాంశాలలో శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు బి.వైకుంఠరావు, కోరాడ వెంకటప్రభావతి, పారా ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో బంగారు పతక విజేత ఆర్.సోమేశ్వరరావు, వెయిట్‌లిఫ్టింగ్ కోచ్ ఎం.రమేష్‌బాబు, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కె.గోవిందరావులను దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. తొలుత ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి భాష్యం స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో ఆర్.సూర్యారావు, సెట్విజ్ సీఈఓ సత్యనారాయణ, క్రీడల అధికారి కె..ఆనందలక్ష్మి, జిల్లా ఒలింపిక్స్ అండ్ గేమ్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరశు ఆయుధం బహూకరణ

**పార్వతీపురం టౌన్:** స్థానిక శ్రీ విద్యా సర్వమంగళా దేవి పీఠానికి మానాపురం గ్రామానికి చెందిన మహాసాక్తేయ పీఠ వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ భైరవానంద మహాస్వామి పరశురాముడు ఆయుధమైన పరశు ఆయుధాన్ని మంగళవారం బహూకరించారు. పరశు ఆయుధాన్ని అమ్మవారికి బహూకరించడం ఆనందంగా ఉందని దేవీ పీఠం వ్యవస్థాపకుడు మురపాక కాళిదాసు శర్మ తెలిపారు. ఆయుదాన్ని అమ్మవారి పాదాల చెంత ఉంచి లోకం సుభిక్షంగా ఉండాలని పూజిస్తామని స్వామి తెలిపారు.



# ప్రసవ వేదన

- సుమారు 12 గంటల పాటు నరకయాతన
- పీవో ఫోన్‌తో పరుగు తీసిన వైద్యులు
- గర్భిణికి పురుడుపోసిన వైనం
- ఇద్దరు మగబిడ్డల్లో ఒకరు మృతి



వైద్యసేవలు పొందుతున్న కమల

**సాలూరు రూరల్:** ఓ గిరిజన గర్భిణి సుమారు 12 గంటల పాటు అనుభవించిన ప్రసవ వేదన బంధువులను కంటతడి పెట్టించింది. వైద్యులను కలవరపెట్టించింది. ఐటీడీఏ పీవో లక్ష్మీషా ఫోన్‌తో అప్రమత్తమైన వైద్యులు గర్భిణికి పురుడు పోశారు. బాలింతను, ఇద్దరు మగబిడ్డల్లో ఒక మగ బిడ్డను సంరక్షించారు. వివరాల్లోకి వెళ్తే... సాలూరు మండలంలోని గంజాయిభద్ర పంచాయతీ ధూళిభద్ర గిరిశిఖర గ్రామానికి చెందిన గర్భిణి చోడిపల్లి కమల(23)కు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు పురిటి నొప్పులు ఆరంభమయ్యాయి. వర్షం కురవడంతో ఇంటివద్దే ప్రసవం చేయించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయితే, గర్భిణి జననాంగం నుంచి బిడ్డ కాలు బయటకు వచ్చి పరిస్థితి విషమంగా మారడంతో ఏఎన్‌ఎంకు సాయంత్రం 6.54 నిమిషాలకు ఫోన్‌లో సమాచారం చేరవేశారు. ఆమె వెంటనే 108కు సమాచారం ఇచ్చారు. 108 వాహనం 40 నిమిషాల వ్యవధిలో సారిక గ్రామానికి చేరుకుంది. ఈ లోగా ధూళిభద్ర గ్రామం నుంచి జోరువానలో జీపులో సుమారు 3 కి.మీ. ఘాట్ రోడ్డు గుండా గర్భిణిని సారికకు తీసుకొచ్చి 108 వాహనంలోని ఎక్కించారు. సిబ్బంది ప్రాథమిక వైద్యం అందించి సాలూరు సీహెచ్‌సీకి రాత్రి 8.20 గంటలకు తరలించారు. అక్కడి సిబ్బంది అంబులెన్స్‌లోనే గర్భిణికి వైద్య పరీక్షలు చేశారు. బిడ్డ కాలు బయటకు వచ్చి ఉండడాన్ని చూసి ఐటీడీఏ పీవోకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన హైదరాబాద్ నుంచే జిల్లా వైద్యాధికారులను అప్రమత్తం చేశారు. ఆయన ఆదేశాల మేరకు విజయనగరం ఘోషా ఆసుపత్రికి రాత్రి 11 గంటలు సమయానికి తీసుకెళ్లారు. అప్పటికే అప్రమత్తంగా ఉన్న ఇన్‌చార్జి డిప్యూటి డీఎమ్‌అండ్‌హెచ్‌వో రవికుమార్, పలువురు వైద్యాధికారులు ఆమెకు మెరుగైన వైద్యసేవలందించారు. వేకువజామున 4 గంటల సమయంలో గైనకాలజిస్ట్ ఉష, వైద్యులు శస్త్రచికిత్స చేయగా ఇద్దరు మగబిడ్డలు జన్మించారు. జననాంగం నుంచి కాలు బయటకు వచ్చిన మగ బిడ్డ మరణించగా మరో మగ బిడ్డ సురక్షితంగా ఉన్నాడు. మొదటి కాన్పులో ఆ తల్లికి రక్తం తక్కువగా ఉండడాన్ని గుర్తించిన వైద్యులు రెండు ప్యాకెట్ల రక్తాన్ని ఎక్కించారు. పీవో ఆదేశాలతో వైద్యం అందిందని, ఓ బిడ్డ మృతిచెందినా తల్లి మరో బిడ్డ సురక్షితంగా ఉన్నారని బంధువులు పేర్కొన్నారు.

**ముందే చేరుకోవాలి...**

గిరిశిఖర గ్రామాల్లోని గర్భిణులు ప్రసవ సమయానికి వారం రోజుల ముందే సమీపంలోని పీహెచ్‌సీలకు చేరుకోవాలి. లేదంటే ఇబ్బందులు ఎదురవుతాయి. దీనిపై అవగామన కల్పిస్తున్నాం.

**–లక్ష్మీషా, ఐటీడీఏ పీవో**

# వానలతో అధ్వానం


చెరువు కాదు.. కోమటిపల్లి-కేఎస్‌పురం మెటల్ రోడ్డు

కుండపోత వర్షాలు కలవరం సృష్టిస్తున్నాయి. రహదారులు చెరువుల్ని తలపిస్తున్నాయి. గోతులు ప్రమాదకరంగా పరిణమించాయి. గండ్లతో పంట పొలాలు జలమయమయ్యాయి. గ్రామీణుల రాకపోకలకు విఘాతం కలిగిస్తున్నాయి. శిథిల గృహాలు కూలిపోతున్నాయి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు ప్రారంభించాలన్న వినతులు బాధితుల నుంచి వినిపిస్తున్నాయి.
-సీతానగరం

- చెరువుల్ని తలపిస్తున్న బీటీ రోడ్లు
- ప్రమాదకరంగా గోతులు
- రాకపోకలకు గ్రామీణుల అవస్థలు
- నీట మునిగిన వరి చేలు

సీతానగరం మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులను తలపించేలా రోడ్లు తయారయ్యాయి. దీంతో రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడికి వెళ్లేందుకు వీల్లేకపోవడంతో విలవిల్లాడిపోతున్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల రోడ్లన్నీ గోతుల మయమైనా ఇంతవరకూ మరమ్మతులు ప్రారంభించలేదు. బొబ్బిలి మండలం కోమటిపిల్లి-పూనుబుచ్చిం పేట బీటీ, మెటల్‌రోడ్లు, కె.సీతారాంపురం-రంగంపేట, రాష్ట్రీయ రహదారిపై కాశీపేట కూడలి నుంచి పణుకుపేట మీదుగా కె.సీతారాంపురం బీటీరోడ్లు గోతులమయమయ్యాయి. వెంకటాపురం-లక్ష్మీపురం, రాష్ట్రీయ రహదారిపై ఏగోటివలస కూడలి-గాదెలవలస, అంటిపేట-ఆర్.వెంకంపేట గ్రామాల రోడ్డు పాడైపోయినా ఇంతవరకూ పట్టించుకోలేదు. రంగంపేట సమీపంలో మునిగిన 5 ఎకరాల వరిచేనులో నీరు చేరడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.


ప్రమాదకరంగా రంగంపేట బీటీ రోడ్డు


పణుకుపేట సమీపంలో బీటీరోడ్డుపై గోతులు


పణుకుపేట వద్ద నీట మునిగిన వరి చేను

## చదువుకు విఘాతం

కోమటిపిల్లి రోడ్డు గోతులమయం కావడంతో సకాలంలో కళాశాలలు, పాఠశాలలకు వెళ్లలేకపోతున్నాం. ఈ గ్రామాల నుంచి 30 మంది విద్యాలయాలకు వెళ్తుంటాం. రోడ్డు బాగోలేక చదువు కుంటుపడుతోంది.
– ఆర్.నవీన్, ఇంజనీరింగ్ విద్యార్థి, కేఎస్ పురం, సీతానగరం మండలం


## నడవలేకపోతున్నాం

రాళ్లు తేలి, గోతులమయమైన బీటీ రోడ్డుపై నడవలేక ఇబ్బంది పడుతున్నాం. రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని గత ఎన్నికల నుంచి పాలకులు చెబుతున్నా ఇంతవరకూ అమలు కాలేదు. ద్విచక్రవాహనాలు వెళ్లడానికి అవస్థలు పడుతున్నాం. తక్షణమే రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు చేయాలి.
– ఎ.శివున్నాయుడు, రంగంపేట, సీతానగరం మండలం



## గలగలా చంపావతి


వంతెన వద్ద నిండుగా ప్రవహిస్తున్న చంపావతి నది



రామతీర్థం కాజ్‌వే వద్ద ఉధృతంగా ప్రవాహం

**నెల్లిమర్ల:** జిల్లాలోనే అతిపెద్ద నది చంపావతి ఎట్టకేలకు జలకళ సంతరించుకుంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నది నిండుగా ప్రవహిస్తోంది. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైన మూడు నెలల తర్వాత కూడా నదిలో నీరు చేరలేదు. పదిరోజుల క్రితమే నదిలో కాస్త నీరు చేరింది. నాలుగు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలతో రోజురోజుకూ ప్రవాహం పెరుగుతోంది. మంగళవారానికి ప్రవాహం మరింత పెరిగింది. రెండు ఒడ్లను తాకుతూ ప్రవాహం సాగుతోంది. దీంతో కుమిలి కాలువ కూడా నీటితో నిండుగా ప్రవహిస్తోంది. ఈ ఏడాదికి ఇదే పెద్ద ప్రవాహమని స్థానికులు చెబుతున్నారు.


జియ్యమ్మవలస మండలం చినబుడ్డిడిలో నీటమునిగిన పంటపొలాలు


కొమరాడ మండలంలో గండి కొట్టిన గట్లపై వరిచేనుతో దీనంగా రైతులు

## 'గండి'.. చూసి నడవండి


పెదనడిపల్లి రోడ్డుపై గండి

**చీపురుపల్లి రూరల్:** పెదనడిపల్లి గ్రామానికి వెళ్లే తారు రోడ్డుకు గండి ఏర్పడింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పెదనడిపల్లి గ్రామానికి దగ్గరగా ఉండే రహదారి మధ్యలో గండి ఏర్పడి రాకపోకలకు ఆటంకం కలిగిస్తోంది. ప్రస్తుతానికి గండి వద్ద ప్రమాదాలు చోటు చేసుకోకుండా స్థానికులు రాళ్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున తక్షణం మరమ్మతులు ప్రారంభించాలని వాహనచోదకులు కోరుతున్నారు.


కురుపాం మండలం మొండెంఖల్‌లో కూలిన రేకుల ఇల్లు

## కూలిన రేకుల ఇల్లు

**కురుపాం:** మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొండెంఖల్ గ్రామానికి చెందిన పెద్దింటి రవి రేకుల ఇల్లు, మట్టిగోడలు నానిపోవడంతో మంగళవారం ఉదయం పూర్తిగా కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకరరావు కూలిన ఇల్లును పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించారు.

# నెరవేరని చిలకల గెడ్డ!

పదిహేను గ్రామాలు.. ఆరు వేల ఎకరాలు.. పైరుకు ఊపిరి పోయవచ్చు. పసిడి పంటలు పండించవచ్చు. అన్నదాతకు అండగా నిలవొచ్చు. కావలసింది పాలకుల కార్యాచరణ. అదే ఉంటే.. చిలకలగెడ్డ ఎప్పుడో పూర్తిస్థాయి జలాశయంగా మారేది. వర్షాధారంపై పండించాల్సిన అగత్యం తప్పేది. ఆంగ్ల పాలకుల హయాంలోనే బీజం పడిన చిలకల గెడ్డ జలాశయం ఇన్నేళ్లయినా కార్యరూపం దాల్చలేదు. దివంగత నేత వైఎస్ ముందుకొచ్చినా ఆయన హఠాన్మరణంతో హామీ అమలు కాలేదు.
– శృంగవరపుకోట రూరల్

- చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టంపై నిరాదరణ
- అటకెక్కిన జలాశయం నిర్మాణ హామీ
- ఆక్రమణలతో పొలాలకు అందని నీరు
- అభివృద్ధి చేస్తే ఆరువేల ఎకరాలకు అండ
- చోద్యం చూస్తున్న అధికారులు, పాలకులు


సాక్షి ఫోకస్

అభివృద్ధికి నోచని చిలకలగెడ్డ ఆనకట్ట

ఆంగ్ల పాలకుల హయాంలో చిలకల గెడ్డ ఆనకట్టకు బీజం పడింది. స్వాతంత్ర్యానంతరం 1957లో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చిలకలగెడ్డ గిరిజన గ్రామ సమీపంలో ఆనకట్ట నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేసారు. అనంతర కాలంలో తాటిపూడి జలాశయం నిర్మాణం ప్రారంభం కావటంతో చిలకలగెడ్డ మరుగున పడింది. చిలకలగెడ్డ సిస్టంను జలాశయంగా అభివృద్ధి చేస్తే తాటిపూడి జలాశయానికి నీటి లభ్యత తగ్గిపోతుందని నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించటంతో ప్రతిపాదనలు నిలిచిపోయాయి.

## వైఎస్ వరమిచ్చినా..

అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అకాల మరణంతో ఆ ప్రతిపాదన మరుగున పడిపోయింది. ఇప్పుడున్న ఆనకట్ట సిస్టం, కాలువలను పూర్తిస్థాయిలో మెరుగు పరిస్తే 15 గ్రామాల పరిధిలో 6వేల ఎకరాలకు సమృద్ధిగా సాగునీటిని అందించవచ్చని ఈ ప్రాంత రైతులు స్పష్టం చేస్తున్నారు.

## ఆక్రమణలతో అందని నీరు

చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టం సాగునీటి కాలువలు మండల పరిధిలో ఎక్కడ పడితే అక్కడ ఆక్రమణలకు గురికావటంతో సుమారు 45 చెరువులకు నీటి లభ్యత కరువవుతోందని కిల్తంపాలెం, ముకుందపురం, పెదఖండేపల్లి, విశ్వనాధపురం, కృష్ణాపురం, పోతనాపల్లి, ధర్మవరం, మామిడిపల్లి, మధుపాడ తదితర గ్రామాల ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టంను అభివృద్ధి చేయకపోవటంతో ఎప్పటికప్పుడు రైతులందరూ కలిసి శ్రమదానంతో ఇసుక బస్తాలు పేర్చి నీటిని కాలువల వైపు మళ్లించాల్సి వస్తోంది. ఇప్పటికైనా చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి కబ్జా అయిన కాలువ భూములను నీటిపారుదల శాఖాధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.


చిలకలగెడ్డ నీరు వృధా కాకుండా శ్రమదానంతో మళ్లిస్తున్న రైతులు

## ఆక్రమణలే అడ్డంకి



చిలకలగెడ్డ పాత ఆనకట్ట సిస్టం అభివృద్ధికి పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయాలి. కాలువ భూములు ఆక్రమణలకు గురవడంతో చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టం నుంచి లింక్ చెరువులకు నీరు సరిగ్గా ప్రవహించడం లేదు. ఆనకట్ట దిగువున 350 ఎకరాల విస్తీర్ణంలో కంచివాని చెరువుతో పాటు మరో 44 చెరువులున్నాయి. వీటికి నీటి లభ్యత చేకూరితే 6వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది.
– లగుడు తిరుపతి, అధ్యక్షుడు, చిలకలగెడ్డ నీటి సంఘం, ధర్మవరం

## రూ.50 లక్షలతో అభివృద్ధి



చిలకలగెడ్డ ఆనకట్ట సిస్టం అభివృద్ధికి ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఇటీవల రూ.50 లక్షలు మంజూరు చేయించారు. త్వరలోనే ఆ నిధులతో కాలువలు, ఆనకట్ట సిస్టంకు మరమ్మతులు జరిపించి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం.
– కాంద్రేగుల హనుమంతరావు,ఏఈ, నీటిపారుదల శాఖ, ఎస్.కోట

# 'అ'క్షరాలా అద్భుతం

పిండివంటలు ఘుమఘుమలాడాయి. పంచెకట్టు వస్త్రధారణలు కనువిందు చేశాయి. పంట పరికరాలు ఆకట్టుకున్నాయి. 'అ'క్షరాలా.. విద్యార్థుల విన్యాసానికి అభినందనలు కురిశాయి. తెలుగు దినోత్సవాన్ని తెర్లాం, పెరుమాళి గ్రామాల్లోని ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు విలక్షణంగా.. వినూత్నంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను తెర్లాం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోట శ్రీధరరావు, పెరుమాళి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్.వైకుంఠరావు, మండల విద్యాశాఖాధికారి జె.త్రినాథరావు అభినందించారు.
- తెర్లాం రూరల్


తెర్లాం మండలం పెరుమాళి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన తెలుగు వంటల ప్రదర్శన


వ్యవసాయ పరికరాలను ప్రదర్శిస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు


పెరుమాళి ఆదర్శ పాఠశాలలో తెలుగు పుస్తకాలు, గ్రంథాల ప్రదర్శన


తెర్లాం ఉన్నత పాఠశాలలో 'అ' ఆకారంలో విద్యార్థుల విన్యాసం


తెలుగు సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు